PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd
Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna
హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 266 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 07 రూ - 03/- శనివారం 21 సెప్టెంబర్ 2024

వరద బాధితులకు శ్రీ ఇందు ఇంజనీరింగ్, టెక్నాలజీ కాలేజ్ వారు 10 లక్షల రూపాయల విరాళం...




గంజాయి స్మగ్లర్ అరెస్ట్: భారీగా పట్టుబడిన గంజాయి




# సింగరేణి కార్మికులకు తీపి కబురు



- దసరాకు ముందే కార్మికుల కుటుంబాల్లో పండగ
- కార్మిక కుటుంబాలకు అందనున్న రూ.796 కోట్లు
- ఒక్కో కార్మికునికి రూ.1.90 లక్షలు
- తొలిసారిగా కాంట్రాక్ట్ కార్మికులకూ రూ.5 వేలు అందజేత
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**రామగుండం, సెప్టెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** సింగరేణి కార్మికులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీపి కబురు అందించారు. గతేడాది సింగరేణి సంస్థ ఉత్పత్తి, గడించిన లాభాల ఆధారంగా బోనస్‌ను ప్రకటించారు. ఒక్కో కార్మికునికి రూ.1.90 లక్షలు, కాంట్రాక్ట్ కార్మికులకు రూ.5 వేలు చొప్పున బోనస్ చెల్లించాలని నిర్ణయించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ప్రక్రియలో సింగరేణి కార్మికులు అగ్రభాగాన నిలిచారని, ఉద్యమాన్ని పతాక స్థాయికి తీసుకెళ్లడంతో గని కార్మికుల పాత్ర మరువలేనిదని ముఖ్యమంత్రి గుర్తుచేశారు.సింగరేణి లాభాలు, విస్తరణ.. బోనస్‌కు సంబంధించిన వివరాలను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క వివరించారు. సింగరేణి కార్మికుల శ్రమతో 2023-24 సంవత్సరంలో సంస్థకు మొత్తంగా రూ.4,701 కోట్ల ఆదాయం సమకూరింది. ఇందులో సంస్థ విస్తరణ, పెట్టుబడులకు రూ.2,289 కోట్లు కేటాయించగా మిగిలినవి రూ.2,412 కోట్లు. ఇందులో మూడో వంతు రూ. 796 కోట్లను

వివరాలు 2లో

# స్టేషన్ ఘన్‌పూర్‌కు ఉప ఎన్నిక తప్పదు

## కడియంకు బుద్ధి చెప్పడం ఖాయం: కెటిఆర్



**హైదరాబాద్,సెప్టెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** త్వరలో స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గం పైన మరోసారి గులాబీ జెండా ఎగరడం ఖాయమని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ అన్నారు. పార్టీ మారిన ప్రస్తుత ఎంఎల్ఎ కడియం శ్రీహరిపైన అనర్హతవేటు ఖాయమని పేర్కొన్నారు. త్వరలోనే స్టేషన్ ఘనపూర్‌కు ఉప ఎన్నికలు రానున్న నేపథ్యంలో పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్యతో శుక్రవారం కెటిఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రానున్న ఉప ఎన్నికలలో అనుసరించాల్సిన వ్యూహంపైన తాటికొండ రాజయ్య పలు సలహాలు, సూచనలు కెటిఆర్‌తో పంచుకున్నారు. పార్టీని మోసం చేసి, ప్రజల ఆకాంక్షలను తుంగలో తొక్కి రాజకీయ స్వార్థంతో పార్టీ మారిన కడియం శ్రీహరిని స్టేషన్ ఘన్‌పూర్‌లో ఓడించేందుకు ప్రజలంతా సంసిద్ధంగా ఉన్నారని

వివరాలు 2లో

# కాంగ్రెస్ అంటేనే అబద్ధం, మోసం



- తెలంగాణలో రుణమాఫీ చేయలేక పోతోంది
- కర్నాటకలో వినాయకుడిని జీపెక్కించారు
- టుక్డే..టుక్డే గ్యాంగ్ కాంగ్రెస్‌ను నడిపిస్తోంది
- మహారాష్ట్ర వార్ధాలో మోడీ ఘాటు విమర్శలు

**ముంబయి,సెప్టెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాంగ్రెస్ అంటేనే అబద్ధం, మోసం, నిజాయతీ లేకపోవడం అని ప్రధాని నరేంద్రమోదీ ఘాటుగా విమర్శించారు.తెలంగాణలో రుణమాఫీ చేస్తామని ఆ పార్టీ హామీ ఇచ్చి రైతుల నుంచి తప్పించుకొని తిరుగుతోందని మండిపడ్డారు. మహారాష్ట్రలోని వార్ధాలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని నరేంద్రమోదీ మాట్లాడుతూ కాంగ్రెస్ నేతల పై తీవ్ర విమర్శలు చేశారు. దేశంలో అత్యంత అవినీతికరమైన కుటుంబం ఏదైనా ఉందంటే అది కాంగ్రెస్ రాజకుటుంబమే అని ప్రధాని తీవ్రంగా మండిపడ్డారు.అర్బన్ నక్సల్స్, తుక్డే తుక్డే గ్యాంగ్ కాంగ్రెస్‌ను నడిపిస్తోందని దుయ్యబట్టారు. ఇప్పుడున్నది గతంలోని కాంగ్రెస్ కాదని, ఆ పార్టీలో దేశభక్తి, స్ఫూర్తి పూర్తిగా తుడిచిపెట్టుకుపోయాయని అన్నారు. గణపతి ఉత్సవాలను కూడా ఆ పార్టీ వ్యతిరేకిస్తోందని మోదీ పునరుద్ఘాటించారు. నేటి కాంగ్రెస్ గణపతి పూజను కూడా అసహ్యించుకుంటోంది. స్వాతంత్ర్య పోరాట సమయంలో లోకమాన్య బాల గంగాధర్ తిలక్ నాయకత్వంలో దేశ ఐక్యతను పెంచడానికి గణపతి ఉత్సవాన్ని ఏర్పాటు చేశారు. ఇందులో అన్ని ప్రాంతాల, వర్గాల ప్రజలు కలిసి పాల్గొంటారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం వినాయకుడి విగ్రహాన్ని పోలీసు జీపులో ఎక్కించి, అవమానించిన ఘటన మీా అందరికీ తెలుసు. ప్రజలు పూజించిన దేవుని విగ్రహాన్ని పోలీసు వ్యాన్‌లో బంధించారు. ఈ విషయంపై కాంగ్రెస్ మిత్రపక్షాలు కూడా మౌనంగా ఉండడం నాకు ఆశ్చర్యం కలిగిస్తోంది. కాబట్టి మనమంతా ఏకమై కాంగ్రెస్ చేస్తున్న పాపాలకు తగిన బుద్ధి చెప్పాలని మోదీ అన్నారు. నేటి కాంగ్రెస్‌లో దేశభక్తి స్ఫూర్తి చచ్చిపోయి, ద్వేషం అనే దెయ్యం ప్రవేశించిందని మోదీ దుయ్యబట్టారు. కర్ణాటక, తెలంగాణలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను కష్టాల్లోకి నెట్టేస్తోందని అన్నారు. విదేశాలకు వెళ్లి దేశానికి వ్యతిరేకంగా మాట్లాడుతూ భరతమాతను, దేశ సంస్కృతిని అవమానిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కల్తీ నెయ్యి వ్యవహారంలో దోషులను వదిలేది లేదు

- లడ్డూ ప్రసాదాన్ని కూడా జగన్ కల్తీ చేశారు
- ఆగ్రహం వ్యక్తం చేసిన సిఎం చంద్రబాబు



**ఒంగోలు,సెప్టెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** తిరుమల లడ్డూ కల్తీ వ్యవహారంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మరోమారు ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమార్కులపై కఠిన చర్యలు తప్పవంటూ గట్టి వార్ని ంగ్ ఇచ్చారు. తాజాగా మద్దిరాలపాడులో రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న సీఎం చంద్రబాబు.. గత వైసీపీ ప్రభుత్వ నిర్వాకాలపై కన్నెర్ర జేశారు. ఎంతటి దారుణాలకు పాల్పడ్డారో ప్రజలకు వివరిస్తూనే.. తప్పు చేసిన వారిని వదిలిపెట్టబోనని స్పష్టం చేశారు. నేను చాలా మంది ముఖ్యమంత్రులను చూశాను. కానీ, జగన్ లాంటి సీఎంను ఎప్పుడూ చూడలేదు. 2019-2024 మధ్య పని చేసిన ముఖ్యమంత్రి లాంటి వ్యక్తిని తాను ఇంతవరకు చూడలేదు.. చూడబోను. శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని కూడా జగన్ కల్తీ చేశాడు. కల్తీ నెయ్యితో దేవుడికి నైవేద్యం పెట్టారు.

వివరాలు 2లో

# గల్ఫ్‌లో చనిపోయిన వారి కుటుంబాలకు 5 లక్షల రూపాయల ఎగ్జిషియా: సీఎం




# పని ప్రదేశాల్లో స్వేచ్ఛ ఉండాలి

## అన్యాయమనిపిస్తే నిర్భయంగా ఫిర్యాదు చేయాలి: మహిళా సదస్సులో మంత్రి సీతక్క



**హైదరాబాద్,సెప్టెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** తమకు జరిగిన లేదా జరుగుతున్న అన్యాయాలపై మహిళలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని మంత్రి సీతక్క అన్నారు. ఇలాంటివి దాచుకోవడం వల్ల మరిన్ని ఘటనలు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. పని ప్రదేశంలో మహిళలపై వేధింపులను అరికట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని మంత్రి సీతక్క తెలిపారు. సీఐఐ ఇండియన్ వుమెన్ నెట్‌వర్క్ ఆధ్వర్యంలో నాయకత్వం అంశంపై నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లాడారు. వేధింపులపై ఫిర్యాదు చేసేందుకు మహిళలు ధైర్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఉన్నత స్థానాల్లో ఉన్న స్త్రీలు తోటి వారికి తగిన ప్రోత్సాహం అందించాలన్నారు. గ్రామీణ యువతకు తగిన ప్రోత్సాహం అందించినప్పుడే అభివృద్ధి సాధ్యమతుందని చెప్పారు. ప్రతి మహిళ తల్లి, సోదరి స్థానంలో ఉండి ఆలోచించి యువతకు తగిన తోడ్పాటు ఇవ్వాలని కోరారు. ఉద్యోగ, ఉపాధి పనులకు వెళ్లే స్త్రీల రక్షణ కోసం ఇటీవల టీ సేఫ్ యాప్‌ను పోలీసు శాఖ తీసుకొచ్చిందని సీతక్క చెప్పారు.

# నీట్ కౌన్సెలింగ్‌లో స్థానికత వ్యవహారం

## తెలంగాణ విద్యార్థులకు సుప్రీంలో ఊరట




**హైదరాబాద్,సెప్టెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** నీట్ కౌన్సెలింగ్‌లో స్థానికత వ్యవహారంలో తెలంగాణ విద్యార్థులకు ఊరట లభించింది. హైకోర్టును ఆశ్రయించిన విద్యార్థులు కౌన్సెలింగ్‌కు హాజరయ్యేందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలిపింది. కౌన్సెలింగ్ సమయం అతి తక్కువగా ఉండటంతో ఈ ఒక్కసారికి అవకాశం ఇవ్వాలని నిర్ణయించినట్లు పేర్కొంది. ఈ మేరకు సుప్రీంకోర్టుకు తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. స్థానికత వ్యవహారంపై హైకోర్టు తీర్పును రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. ఈ ఒక్కసారికి హైకోర్టును ఆశ్రయించిన విద్యార్థులకు అవకాశం ఇవ్వనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం తరపు న్యాయవాదులు తెలిపారు. స్థానికతను నిర్ధరిస్తూ నాలుగు రాజ్యాంగ ధర్మాసనాల తీర్పులు ఉన్నాయని గుర్తు చేశారు. అన్ని తీర్పులు

వివరాలు 2లో

## వరద బాధితులకు భాష్యం విద్యాసంస్థ వారి 1కోటి 25 లక్షల రూపాయల విరాళం...



**హైదరాబాద్.సెప్టెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరద బాధితుల సహాయార్థం భాష్యం విద్యా సంస్థల తరఫున ముఖ్యమంత్రి సహాయ నిధికి 1కోటి 25లక్షల రూపాయల విరాళాన్ని అందించింది. విద్యా సంస్థల చైర్మన్ రామకృష్ణ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఈ మేరకు విరాళం చెక్కును అందజేశారు. సహాయ కార్యక్రమాల్లో ప్రభుత్వానికి అండగా నిలిచినందుకు ముఖ్యమంత్రి వారిని అభినందించారు.

## వరద బాధితులకు శ్రీ ఇందు ఇంజనీరింగ్, టెక్నాలజీ కాలేజ్ వారు 10 లక్షల రూపాయల విరాళం...



**హైదరాబాద్.సెప్టెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):**వరద బాధితుల సహాయార్థం శ్రీ ఇందూ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (ఇబ్రహీంపట్నం) తరఫున ముఖ్యమంత్రి సహాయ నిధికి 10 లక్షల రూపాయల విరాళాన్ని అందించింది. కాలేజీ చైర్మన్ ఆర్. వెంకట్ రావు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి ఈ మేరకు విరాళం చెక్కును అందజేశారు. సహాయ కార్యక్రమాల్లో ప్రభుత్వానికి అండగా నిలుస్తూ విరాళం అందించినందుకు ముఖ్యమంత్రి వారిని అభినందించారు.

## గల్ఫ్‌లో చనిపోయిన వారి కుటుంబాలకు 5 లక్షల రూపాయల ఎగ్జిషియా: సీఎం



**హైదరాబాద్, సెప్టెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణకు చెందిన గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్న ముఖ్యమంత్రికి మంత్రి పొన్నం ప్రభాకర్, విప్ ఆది శ్రీనివాస్, గల్ఫ్ సంఘాల ప్రతినిధులు కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ మేరకు, గల్ఫ్ దేశాల్లో కార్మికులెవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబానికి 5 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ఇచ్చే విధంగా ఉత్తర్వులు జారీ అయ్యాయి.అలాగే, గల్ఫ్ కార్మికుల కష్టనష్టాలను అధ్యయనం చేయడానికి ఒక సలహా కమిటీని ఏర్పాటు చేయడం, గల్ఫ్ వర్కర్ల కుటుంబాల సమస్యల పరిష్కారానికి ప్రవాసీ ప్రజావాణిని ఏర్పాటు చేయడం, వారి పిల్లలకు రెసిడెన్షియల్ స్కూళ్ల అడ్మిషన్లలో ప్రాధాన్యతనివ్వడం వంటి అంశాలతో ప్రభుత్వం జీవో జారీ చేసింది.ఈ నేపథ్యంలో గల్ఫ్ సంఘాల ప్రతినిధులు ముఖ్యమంత్రిని కలిసి సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు.

## లోయలోకి జారిపడ్డ బస్సు

### - ముగ్గురు జవాన్ల మృతి

**శ్రీనగర్,సెప్టెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** జమ్మూకశ్మీర్ లోని బుద్గాం జిల్లాలో శుక్రవారంనాడు ఘోర బస్సు ప్రమాదం చోటుచేసుకుంది. పుల్వామా నుంచి బుద్గాం వెళ్తున్న బస్సు ప్రమాదవశాత్తూ కింద నున్న లోయలోకి జారిపడటంతో అందులో ప్రయాణిస్తున్న ముగ్గురు సరిహద్దు భద్రతా దళ జవాన్లు మృతి చెందారు. మరో 26 మంది గాయపడ్డారు. రెండో విడత అసెంబ్లీ ఎన్నికల సన్నాహకాల్లో భాగంగా బస్సులో వీరంతా వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్టు తెలిసింది. సమాచారం తెలిసిన వెంటనే రెస్క్యూ బృందాలు వెంటనే రంగంలోకి దిగాయి.క్షతగాత్రులనుహుటాహుటినఆసుపత్రికి తరలిస్తున్నారు.

# 15 ఏళ్లు దాటిన వాహనాలకు రోడ్లపైకి నో పర్మిషన్

# జనవరి నుంచి అమలుకు రేవంత్ సర్కార్ ప్లాన్...

**హైదరాబాద్, సెప్టెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** కాలుష్యానికి కారణమయ్యే వాహనాలను స్క్రాప్ చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం భావిస్తోంది. 2025 జనవరి ఒక్కటి నుంచి 15 ఏళ్లు లేదా అంతకంటే ఎక్కువ కాలం ఉన్న వాహనాలను, ఫిట్ నెస్ పరీక్షల్లో ఫెయిలైన వాహనాలను రోడ్లపైకి అనుమతించరు. లేదా ఇలాంటి వాహనాలను రిజిస్ట్రేషన్ కూడా చేయవద్దని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.**వాహనాలకు ఫిట్ నెస్ పరీక్షలు....** ఫిట్ నెస్ పరీక్షల్లో పాసైన వాహనాలు గ్రీన్ ట్యాక్స్ చెల్లిస్తే మరో మూడు నుంచి ఐదు ఏళ్ల పాటు పనిచేసేందుకు అనుమతిస్తారు. అయితే 15 ఏళ్లు దాటిన ప్రభుత్వ వాహనాలను కూడా స్క్రాప్ చేయనున్నారు. ఇలాంటి వాహనాలను ప్రభుత్వ శాఖల్లో పది వేలు ఉన్నాయి. దిల్లీలో మాత్రమే ప్రస్తుతం 15 ఏళ్లు దాటిన వాహనాలను రోడ్లపైకి అనుమతించడం లేదు. కర్ణాటక, మహారాష్ట్ర, ఉత్తర్ ప్రదేశ్, రాజస్థాన్ సహా ఇతర రాష్ట్రాలు ప్రతిపాదించిన విధానాలను తెలంగాణలో కూడా అమలు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. **గ్రేటర్ లో ఇరవై లక్షల వాహనాలు....** తెలంగాణలో15 ఏళ్లు దాటిన వాహనాలు 30 లక్షలకు పైగా ఉన్నాయి. అయితే గ్రేటర్ హైద్రాబాద్ పరిధిలోనే ఈ వాహనాలు ఏరవై లక్షలున్నాయని ప్రభుత్వ గణాంకాలు చెబుతున్నాయి. ఇందులో పదిహేడు లక్షల ద్విచక్రవాహనాలు, 3.5 లక్షల కార్లు, లక్ష గూడ్స్ క్యారేజీలు,ఇరవై వేల ఆటోరిక్షాలున్నాయి. **స్క్రాప్ చేయాల్సిన లిస్ట్ లో 1000 ఆర్టీసీ బస్సులు...** పదిహేను ఏళ్లు దాటిన వాహనాల జాబితాలో వెయ్యి ఆర్టీసీ బస్సులున్నాయి. పలు విద్యా సంస్థల బస్సులు రెండు వేలు పదిహేను ఏళ్లు దాటినట్టుగా అధికారులు గుర్తించారు. పాత వాహనాలను స్క్రాప్ చేసిన యజమానులకు మోటార్ వాహనాల పన్నుపై పది నుంచి పదిహేను శాతం వరకు రాయితీని ఇచ్చే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోంది.కేంద్ర రోడ్డు రవాణ, రహదారుల మంత్రిత్వ శాఖ నివేదిక మేరకు 15 ఏళ్లు దాటిన వాహనాలతో వెయ్యి రోడ్డు ప్రమాదాలు నమోదయ్యాయి. 2022లో ఈ వాహనాలతో 1,306 ప్రమాదాలు జరిగాయి. ఈ ప్రమాదాల్లో 418 మంది చనిపోయారు. ముఖ్యంగా 15 ఏళ్లు పైబడిన వాహనాలు తరచుగా పాడైపోతున్నాయని రోడ్డు భద్రతా నిపుణులు చెబుతున్నారు.



## సింగరేణి కార్మికులకు తీపి కబురు

(మొదటి పేజీ తరువాయి)

కార్మికులకు బోనస్‌గా ప్రకటించారు.సింగరేణిలో మొత్తం 41,387 మంది శాశ్వత కార్మికులు, ఉద్యోగులు ఉన్నారు. ఒకొక్కరికి బోనస్ కింద రూ.1.90 లక్షలు. గతేడాది సింగరేణి కార్మికులకు అందిన బోనస్ రూ.1.70 లక్షలు మాత్రమే. గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది అదనంగా ఒకొక్కరికి రూ.20 వేలు.సింగరేణి సంస్థ చరిత్రలోనే తొలిసారిగా కాంట్రాక్ట్ కార్మికులకు కూడా బోనస్ చెల్లింపు. సంస్థలోని 25 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులకు తొలిసారి రూ.5 వేల చొప్పున బోనస్.సింగరేణి సంస్థ భవిష్యత్ అవసరాలకు తగినట్లు పెట్టుబడులు పెట్టాలని నిర్ణయం. సోలార్ విద్యుదుత్పత్తి కేంద్రాన్ని 1000 మెగావాట్లకు విస్తరించడం, రామగుండంలో 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ ప్లాంట్ నిర్మాణం, జైపూర్‌లోని ప్రస్తుత థర్మల్ విద్యుదుత్పత్తి కేంద్రంలో మరో 1X800 మెగావాట్ల సామర్థ్యం కల మరో థర్మల్ విద్యుదుత్పత్తి కేంద్రం, రామగుండంలో టీఎస్ జెన్ కో ఆధ్వర్యంలో మరో 1X800 మెగావాట్ల థర్మల్ విద్యుదుత్పత్తి కేంద్రం, ఒడిశాలోని నైనీ బ్లాక్‌పైన (పిట్‌హెడ్) 2,400 మెగావాట్ల సామర్థ్యం కలిగిన సూపర్ క్రిటికల్ థర్మల్ విద్యుదుత్పత్తి కేంద్రం ఏర్పాటుకు నిర్ణయం.వీటితో పాటు సింగరేణి కుటుంబాల సంక్షేమానికి పాఠశాలలు,హైదరాబాద్‌లో మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం.

## కల్తీ నెయ్యి వ్యవహారంలో
## దోషులను వదిలేది లేదు

(మొదటి పేజీ తరువాయి)

శ్రీవారి ప్రసాదంలో ఇష్టానుసారం పదార్థాలు వాడారు. శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీశారు. గత వైసీపీ హయాంలో.. తిరుమలలో దర్శనాలు, భోజనాలు సరిగా లేవు. క్షమించరాని నేరం చేశారు. వదిలిపెట్టేది లేదు. తిరుమలలో సంపూర్ణ ప్రక్షాళన మొదలుపెట్టాం అని సీఎం చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఏమీ తెలియని ఎ1, ఎ2 నా పాలన గురించి మాట్లాడుతున్నారు. పాలన గురించి వీళ్లని అడిగి నేను తెలుసుకోవాలా? తప్పు చేయలేదు.. టెండర్ పిలిచానని జగన్ చెబుతున్నాడు. రూ.320 కే కిలో నెయ్యి వస్తుందంటే ప్రభుత్వం ఆలోచించవద్దా అని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు.

## నీట్ కౌన్సెలింగ్‌లో స్థానికత వ్యవహారం

(మొదటి పేజీ తరువాయి)

స్పష్టంగా ఉన్నా.. మళ్లీ కోర్టును ఆశ్రయించారన్నారు. ఆ వాదనతో విద్యార్థుల తరఫు న్యాయవాది విభేదించారు. కేవలం రెండు, మూడేళ్లు చదువుల కోసం రాష్ట్రానికి దూరంగా ఉంటే స్థానికతను దూరం చేయకూడదని వాదించారు. మెరిట్స్‌లోకి వెళ్లేంత సమయం ఇప్పుడు లేదని.. రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయం చెప్పాలని సీజేఐ సూచించారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం తరఫు న్యాయవాది స్పందిస్తూ విద్యార్థుల భవిష్యత్, ప్రస్తుత సమయాభావం కారణంగా కౌన్సెలింగ్‌కు అనుమతించాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తదుపరి విచారణకు ప్రతివాదులందరికీ ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. మూడు వారాల్లో సమాధానం చెప్పాలని ఆదేశించింది. రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలిపినందున హైకోర్టును ఆశ్రయించిన విద్యార్థులు నీట్ కౌన్సెలింగ్‌కు హాజరయ్యేందుకు అవకాశం కల్పిస్తూ సుప్రీంకోర్టు ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది.

## కోదండరాం సర్ ఆత్మీయ సన్మాన మహోత్సవం

- అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతోంది
- సభలో వెల్లడించిన ప్రొఫెసర్ కోదండరామ్

**హైదరాబాద్, సెప్టెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):**గత భారాస ప్రభుత్వ అరాచకాలతో విసిగిపోయిన ప్రజలు.. మార్పు కోసం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చారని శాసన మండలి సభ్యులు ఆచార్య కోదండరామ్ అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి హయాంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతోందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఖైరతాబాద్ మింట్ కాంపౌండ్‌లోని 1104 యూనియన్ ప్రధాన కార్యాలయంలో యూనియన్ ఆధ్వర్యంలో 'ఆచార్య కోదండరాం సర్ ఆత్మీయ సన్మాన మహోత్సవం' ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలబడటమే తన లక్ష్యమని, అందుకే ప్రజాప్రతినిధిగా కొనసాగుతున్నట్లు చెప్పారు. సమస్యలను సాధ్యమైనంత వరకు పరిష్కరించేందుకు కృషి చేస్తానని వెల్లడించారు. సమస్యలు పరిష్కారం అయిన తర్వాత ఉద్యోగులు పనిచేయరనే భావన అధికారులలో ఉండకూడదన్నారు. అనేక ఆంక్షల తర్వాత ఇలా ప్రశాంతంగా సమస్యల గురించి మాట్లాడుకోవడం సంతోషంగా ఉందన్నారు. సమస్యల కోసం మీ వెంటే ఉంటానని.. అందరం కలిసి సమష్టిగా రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు కృషి చేద్దామన్నారు.

## హైడ్రాకు పూర్తి స్వేచ్ఛ ఉండేలా నిబంధనలు

- 169 మంది అధికారులు, 964 మంది ఔట్‌సోర్సింగ్ సిబ్బంది
- రైతులకు సన్న వడ్లపై రూ.500 బోనస్ ఇవ్వాలని నిర్ణయం
- మూడు వర్సిటీలకు పేర్లు మారుస్తూ నిర్ణయం
- తెలంగాణ కేబినేట నిర్ణయాలు వెల్లడించిన మంత్రులు

**హైదరాబాద్, సెప్టెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):**హైడ్రాకు పూర్తి స్వేచ్ఛ ఉండేలా నిబంధనలు సడలిస్తూ తెలంగాణ కేబినేట్ నిర్ణయించింది. హైడ్రాకు అవసరమైన సిబ్బందిని వివిధ విభాగాల నుంచి డిప్యుటేషన్‌పై కేటాయించనున్నారు. 169 మంది అధికారులు, 964 మంది ఔట్‌సోర్సింగ్ సిబ్బంది కేటాయింపు చేయాలని నిర్ణయించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన తెలంగాణ మంత్రివర్గ సమావేశం జరిగింది. భేటీ అనంతరం కేబినెట్ నిర్ణయాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి మీడియాకు వెల్లడించారు.చెరువులు, కుంటలతో పాటు ప్రభుత్వ స్థలాలను అడ్డగోలుగా ఆక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకునేలా హైడ్రాకు అధికారాలు ఇవ్వనుంది. ఇంకోవైపు ఎన్నికల హామీ మేరకు రైతులకు సన్న వడ్లపై రూ.500 బోనస్ ఇచ్చే అంశంపై కూడా మంత్రివర్గం చర్చించింది. ఈ ఏడాది నుంచే సన్న వడ్లపై బోనస్ ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. దీంతోపాటు మూడు యూనివర్సిటీల పేర్లు మార్చుతూ ప్రభుత్వం నిర్ణించింది. కోఠీ మహిళా యూనివర్సిటీ పేరును చాకలి ఐలమ్మ యూనివర్సిటీగా, పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం పేరును సురవరం ప్రతాప్ రెడ్డి విశ్వవిద్యాల యం, టెక్స్‌టైల్స్ అండ్ హ్యాండ్‌లూమ్స్ యూనివర్సిటీకి కొండ లక్ష్మణ్ బాపూజీ యూనివర్సిటీగా మార్చేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఓఆర్ఆర్ లోపల 27 అర్బన్, లోకల్ బాడీలు ఉన్నాయి. 51 గ్రామ పంచాయతీలను కోర్ అర్బన్‌లో విలీనం చేయాలన్న నిర్ణయానికి కేబినేట్ ఆమోదం తెలిపింది. ఆర్ఆర్ఆర్ దక్షిణభాగం అలైన్‌మెంట్ ఖరారుకు కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఆర్అండ్‌బీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఆధ్వరయంలో 12 మందితో కమిటీ ఏర్పాటు కానుంది. కమిటీ కన్వీనర్‌గా ఆర్అండ్‌బీ ప్రిన్సిపల్ సెక్రటరీ ఉంటారు. పోలీసు ఆరోగ్య భద్రత స్కీమ్ ఎస్‌పీఎల్‌కు కూడా వర్తించనుంది. మనోహరా బాద్‌లో 72 ఎకరాల్లో లాజిస్టిక్ పార్క్ ఏర్పాటుకు ఆమోదం ఇచ్చారు. 8 వైద్య కళాశాలల్లో బోధన, బోధనేతర సిబ్బంది నియామకం చేయనున్నారు. 3వేలకు పైగా పోస్టులకు త్వరలోనే నోటిఫికేషన్ ఇవ్వాలని నిర్ణయించారు. ఖమ్మం జిల్లాలో 58 ఎకరాల్లో పారిశ్రామిక పార్కు ఏర్పాటుకు ఆమోదం లభించింది. ములుగు జిల్లా ఏటూరునాగారం ఫైర్ స్టేషన్‌కు 34 మంది సిబ్బంది మంజూరు చేసిటన్లు వెల్లడించారు. కోస్గి ఇంజినీరింగ్ కళాశాల, హకీంపేటలో జూనియర్ కళాశాల మంజూరు ఇచ్చారు. ఎస్ఎల్బీసీకి సంబంధించిన 4637 కోట్ల రూపాయల రివైజ్డ్ ఎస్టిమేట్ పనులకు కేబినెట్ ఆమోదం తెలిపిందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి వెల్లడించారు. సెప్టెంబర్ 2027 వరకు ఎస్ఎల్బీసీ పనులు పూర్తి చేసి ప్రాజెక్టును ప్రారంభిస్తా మన్నారు. ఎస్ఎల్బీసీ నుంచి ప్రతీ రోజు 4వేల క్యూసెక్కులు.. సంవత్సరానికి 30 టీఎంసీల నీళ్లు 4 లక్షల ఎకరాలకు నీళ్లు వస్తాయన్నారు. ఎస్ఎల్బీసీ పనులు తాను ఇరిగేషన్ మంత్రిగా ఉండగా పూర్తి కావడం ఎంతో ఆత్మ సంతృప్తినిస్తుందన్నారు. కాళేశ్వరం మీద లక్ష కోట్లు ఖర్చు పెడితే లక్ష ఎకరాలకు నీళ్లు రాలేదు. కానీ ఎస్ఎల్బీసీ పనులకు 4 వేల కోట్లు ఖర్చు చేస్తే 4 లక్షల ఎకరాలకు నీళ్లు వస్తాయన్నారు. 40 కిలోమీటర్ల పనుల్లో ఇంకా 9 కిలోమీటర్లు సొరంగం పూర్తి చేయాల్సి ఉందన్నారు. 20 నుంచి 30 నెలల్లో పనులు పూర్తి అవుతాయన్నారు. ఈ ఖరీఫ్ పంట నుంచే సన్న ధాన్యంకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలని నిర్ణయించామన్నారు. జనవరి నుంచి అన్ని రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం సరఫరా చేస్తామన్నారు.నల్గొండ జిల్లా ప్రజలకు మంచి రోజని.. కేసీఆర్ అసెంబ్లీలో ఎస్ఎల్బీసీ గురించి వ్యంగ్యంగా మాట్లాడారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పేర్కొన్నారు. ఎలోరైడ్‌కు శాశ్వత పరిష్కారం ఎస్ఎల్బీసీ అని వెల్లడించారు. గతంలోనే మేనిఫెస్టోలో ఎస్ఎల్బీసీ పూర్తి చేసి పొలాలకు నీళ్లు ఇస్తామని చెప్పామన్నారు. శ్రీశైలంలో డెడ్ స్టోరేజ్ ఉన్న గ్రావిటీ ద్వారా నీళ్లు ఇవ్వొచ్చన్నారు. 24 నెలల్లో పనులు పూర్తి చేసేలా కంపెనీ ప్రతినిధులతో మంత్రులు చర్చించా రన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయ్యేలా తనను అమెరికా పంపి సంబంధిత అధికారులతో సమావేశాలు నిర్వహించేలా చేశారన్నారు. మిషన్ భగీరథలో నల్గొండ జిల్లాలో 4 వేల కోట్ల అవినీతి జరిగిందన్నారు.

## స్టేషన్ ఘన్‌పూర్‌కు ఉప ఎన్నిక తప్పదు

(మొదటి పేజీ తరువాయి)

రాజయ్య తెలిపారు.ఈ మేరకు భారత రాష్ట్ర సమితి పార్టీ శ్రేణులన్నీ కడియం శ్రీహరికి బుద్ధి చెబుతాయన్నారు. ఇప్పటికే తాటికొండ రాజయ్య గారిని స్టేషన్‌ఘన్‌పూర్ ఎన్నికల అభ్యర్థిగా పార్టీ అధ్యక్షులు కెసిఆర్ ప్రకటించిన నేపథ్యంలో ఆయన నాయకత్వంలో మరోసారి స్టేషన్ ఘన్‌పూర్‌లో గులాబీ జెండాను ఎగురవేస్తామని కెటిఆర్ అన్నారు. పార్టీని మరింతగా సంస్థాగతంగా నిర్మాణం చేయడం కోసం త్వరలోనే నియోజకవర్గంలో మరిన్ని కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. పార్టీ శ్రేణులతో త్వరలోనే స్టేషన్ ఘన్‌పూర్‌లో ఒక విస్తతస్థాయి సమావేశాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ మేరకు స్థానికంగా ఉన్న మండల పార్టీ నాయకులతో మాట్లాడి తేదీలను నిర్ణయించాలని కెటిఆర్ రాజయ్యకు విజ్ఞప్తి చేశారు. రాజకీయ స్వార్థంతో పార్టీని వీడిన కడియం శ్రీహరికి బిఆర్ఎస్ శ్రేణులు ప్రజాక్షేత్రంలో బుద్ధి చెప్తాయని ఈ సందర్భంగా కెటిఆర్ పేర్కొన్నారు.

# బీసీలకు జై కొట్టాల్సిందే..!

● బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాల్సిందే...! ● మేమెంతో మాకు అంత

● రాష్ట్ర బీసీ నాయకులు పులి రజనీకాంత్



**హనుమకొండ ప్రతినిధి: సెప్టెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యతను ఇవ్వాలని బీసీ రాష్ట్ర నాయకుడు పులి రజనీకాంత్ డిమాండ్ చేశారు. శుక్రవారం హనుమకొండలోని బి.సి కార్యాలయంలో ఏర్పాటు చేసినటువంటి సమావేశంలో రజనీకాంత్ పాల్గొని మాట్లాడుతూ.. త్వరలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే సర్వేను నిక్కచ్చిగా చేయాలని అన్నారు. బీసీలను ఆయా వర్గాల ప్రజల ఆర్థిక,సామాజిక, రాజకీయ స్థితిగతులు కూడా వెలుగులోకి తీసుకువచ్చి అవకాశం ఇవ్వాలని అన్నారు.మనదేశంలో 60 శాతానికి పైగా ఉన్నటువంటి బీసీలకు ఎప్పుడు అన్యాయం జరుగుతుందని, అలా అన్యాయం జరగకుండా స్థానిక సంస్థల ఎన్నికల్లో సరైన విధంగా బీసీలకు న్యాయం చేయాలని, అదేవిధంగా త్వరలో ఏర్పాటు చేయబోయేటువంటి కార్పొరేషన్లలో కూడా బీసీ నాయకులకు రాష్ట్ర, జిల్లా స్థాయిలలో సముచిత స్థానం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కులగణన సర్వేతో విద్య,ఉద్యోగ రంగాలతో పాటు వారు సామాజికంగా, ఆర్థికంగా కూడా బలపడే అవకాశం ఉందన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం బీసీలు 51 శాతం ఉంటే ఇప్పుడు 60 శాతానికి పైగా ఉన్నారని,అసెంబ్లీ ఎన్నికల్లోను,శాసనమండలి ఎన్నికల్లోను బీసీలకు తీవ్ర అన్యాయం జరిగిందని అన్నారు.బిజెపి,బి ఆర్ ఎస్, కాంగ్రెస్ పార్టీలు దీన్ని దృష్టిలో ఉంచుకొని బీసీలకు సముచిత న్యాయం కల్పించి,నామినేటెడ్ పదవుల్లో అవికాశాలు కల్పించాలని అన్నారు.బీసీ కులాల సంఖ్య వందల్లో ఉంటే కొన్ని కులాలకు మాత్రమే పెద్దపీట వేస్తున్నారని,అందరిని కూడా అవకాశం కల్పించడం లేదని అన్నారు.రిజర్వేషన్ల అమలుతో పాటు సంక్షేమ పథకాల అమల్లోనూ, బీసీ కులాలకే కీలక పాత్ర ఉందని అన్నారు.బీసీ కులాలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. 2018లో పార్లమెంట్ సాక్షిగా రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ భారతదేశంలో రాబోయే జనగణలో కుల గణనకు తప్పకుండా చేస్తామని హామీ ఇచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. దాన్ని పరిగణలోకి తీసుకొని కేంద్ర నామినేటెడ్ పదవుల్లో కూడా బీసీలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. బీసీలంతా ఐక్యతగా పనిచేసి, బి. సి లంత ఉద్యమంలా కదిలి రావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు బుద్ధ వెంకన్న,గుండెకారి రంగారావు,రుద్రారపు రాజు,మహేష్ గౌడ్,రఘు,మహేష్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ములుగు రోడ్డు పెద్దమ్మగడ్డ రోడ్డు వద్ద ధర్నా చేస్తున్న దళితులకు మద్దతు తెలిపిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**వరంగల్ ప్రతినిధి: సెప్టెంబర్ 20 (పీసీడబ్ల్యూ న్యూస్):** పెద్దమ్మగడ్డ దళితుల సమాదులను పరిరక్షించాలని ప్రధాన ములుగు రోడ్డు ఎక్స్ రోడ్ వద్ద ధర్నాపెద్దమ్మగడ్డ దళితుల సమాదులను పరిరక్షించాలని కోరుతూ.. దళితులు, దళిత సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం ములుగు రోడ్డు లోని ఎక్స్ రోడ్ వద్ద ధర్నా చేస్తున్న వారికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ... దళితుల సమాదులను కూల్చుతుంటే చోద్యం చూస్తూ కొందరు మద్దతుగా నిలవడం చాలా దుర్మార్గమైన చర్య.. అని,ఎన్నో ఏళ్లుగా వారు తమ భూముల పత్రాలు ఉన్న నిరక్ష్యారాశ్యత వలన మ్యుటేషన్ గాని, పట్ట చేసుకోవడం గాని చేయలేదని, ఇదే అధనుగా చేసుకుని కొందరు వ్యక్తులు రిజిస్ట్రేషన్ చేసుకుని అన్యాయంగా కూలగొట్టారని, ఈ మేరకు వారి ధర్నాకు మద్దతు తెలిపి దోషులను చట్టపరమైన చర్యలు తీసుకునేలా చేస్తానని హామీ ఇచ్చారు.నగరంలో లాండ్ ఆర్డర్ సమస్యలు లేకుండా సమస్య నిర్మూలన చేసేలా సిపికి,రాష్ట్ర ముఖ్యమంత్రి కి విషయం తెలియజేస్థానని అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, దళితులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ మండల అధ్యక్షులు బుర్ర వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం

- ముఖ్యఅతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ వైస్ చైర్మన్ నాగపురి రాజమౌళి గౌడ్..

**చిట్యాల, సెప్టెంబర్ 20(పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో ని బిజెపి పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ వైస్ చైర్మన్ నాగపురి రాజమౌళి గౌడ్ విచ్చేసి మాట్లాడుతూ జాతీయస్థాయిలో భారతీయ జనతా పార్టీ పిలుపుమేరకు ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి సభ్యత్వ నమోదు కార్యక్రమం ఉంటుంది దాని తర్వాత సంస్థ గత ఎన్నికలు ఉంటాయి దానిలో భాగంగా ఎక్కువ మోతాదులో సభ్యత్వ నమోదు చేయాలని ప్రతి ఒక్క కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారుప్రధానమంత్రి నరేంద్ర మోడీ సంక్షేమ పథకాలకు లబ్ధి చేరుకొని ఎంతోమంది ప్రజలు సభ్యత్వాన్ని తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నారని ఉన్నారు ప్రతి ఒక్కరు కూడా భారతీయ జనతా పార్టీకి మద్దతుగా నిలవాలంటే 88 00 00 2024 నెంబర్ కి మిస్డ్ కాల్ ఇవ్వాలని నరేంద్ర మోడీ కి మద్దతు పలకాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు తీగల జగ్గయ్య మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల రఘు, శ్రీ పెల్లి అనిల్ బిజెపి సీనియర్ నాయకులు సుద్దాల వెంకన్న రాఘవరెడ్డి గుండ సురేష్ రాయని శ్రీనివాస్ మైదాన్ శ్రీకాంత్ వాళ్ళలా ప్రవీణ్ చెన్నవేని సంపత్ అనుపమహేష్ గోపగాని రాజు కచ్చు కుమార్ సారంగపాణి తదితరులు పాల్గొన్నారు.



## బాలవికాస ప్రజల భాగస్వామ్యంతో చేపట్టే కార్యక్రమాలు అద్భుత ఫలితాలను ఇస్తున్నాయి



**హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** బాల వికాస సంస్థ ప్రజల సహకారంతో చేపట్టే కార్యక్రమాలు పేద ప్రజల జీవన ప్రమాణనలలో గణనీయమైన అభివృద్ధికి దోహదపడు తున్నాయని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య గారు తెలిపారు. బాల వికాస ఆధ్వర్యంలో కాజీపేట ఫాతిమానగర్ లోని పీపుల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ సెంటర్ లో ఏర్పాటు చేసిన నేషనల్ లెవల్ వర్క్ షాప్ సి ఎస్ ఆర్ పార్ట్నర్ షిప్ కార్యక్రమానికి ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. బాల వికాస స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రజల భాగస్వామ్యంతో చేపట్టే కార్యక్రమాలు అద్భుత ఫలితాలను ఇస్తున్నాయని తెలిపారు. సెంట్రల్ సోషల్ రెస్పాన్స్ బుల్ (సి ఎస్ ఆర్) ప్రోగ్రాం లో భాగంగా వివిధ రాష్ట్రాల ఎన్ జీఓ ల ప్రతినిధులతో చేపట్టిన కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ఆర్ ఓ ప్లాంట్ల ద్వారా త్రాగు నీరు అందించడం, వాటర్ ట్యాంక్ ల నిర్మాణం, మూఢ నమ్మకాలపై ప్రజలకు అవగాహన కల్పించడం, వితంతువులు సమాజంలో ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన కల్పించడం, మహిళా సాధికారత వంటి కార్యక్రమాలు ఎంతో స్ఫూర్తినిస్తాయని అన్నారు. 45ఏళ్ళు గా బాల వికాస సంస్థ చేపడుతున్న కార్యక్రమాలు అభినదనీయమని వెల్లడించారు. బాల వికాస చేపట్టిన కార్యక్రమాలను ప్రభుత్వం సైతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సైతం చేపడుతున్నాయంటేనే అర్థం అవుతుందనీ అన్నారు. సమాజ దృక్పదాన్ని మార్చడంతో పాటు ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు బాల వికాస సంస్థ గొప్ప కార్యక్రమాలను చేపడుతుందని అన్నారు. కడియం ఫౌండేషన్ ద్వారా మహిళలకు, గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్స్, విద్యార్థినిలకు హైజినిక్ కిట్స్ తో పాటు విద్యా, వైద్య పరంగా అనేక కార్యక్రమాలను చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో బాల వికాస ఎగ్స్ క్యూటివ్ డైరెక్టర్ శౌర్ రెడ్డి, ప్రోగ్రాం డైరెక్టర్ సునీతా రెడ్డి, వివిధ ఎన్జీవో ల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## 24న రవీంద్రభారతిలో ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి మంత్రి కొండా సురేఖను ఆహ్వానించిన తెలంగాణ బిసి ఫెడరేషన్



**హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 20 (పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ బిసి ఫెడరేషన్ కులాల సమితి సభ్యులు శుక్రవారం అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖని ఎంపి ఎమ్మెల్యేస్ కాలనీలోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సెప్టెంబర్ 24 న రవీంద్రభారతిలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తో పాటు బిసి సామాజిక వర్గాల కార్పోరేషన్ ఛైర్మన్ లకు నిర్వహించనున్న ఆత్మీయ సన్మాన కార్యక్రమానికి రావాలని మంత్రి సురేఖ ని ఆహ్వానించారు. బిసిల అభివృద్ధికి, ఐక్యతకు తెలంగాణ బిసి ఫెడరేషన్ కులాల సమితి తరపున చేపట్టే కార్యక్రమాలకు మద్దతునివ్వాలని ఈ సందర్భంగా వారు మంత్రి సురేఖని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం తరపున తనవంతు సహకారం అందిస్తానని మంత్రి సురేఖ వారికి హామీ ఇచ్చారు.

# గంజాయి స్మగ్లర్ అరెస్ట్ : భారీగా పట్టుబడిన గంజాయి

● వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 20 (పీసీడబ్ల్యూ న్యూస్):** గంజాయి అక్రమ రవాణాకు పాల్పడుతున్న ఒక గంజాయి స్మగ్లర్లను హసన్ పర్తి, తెలంగాణ యాంటీ డ్రగ్స్ వరంగల్ విభాగం పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేశారు. వీరి నుండి పోలీసులు సుమారు 85 లక్షల విలువ గల 338 కిలోల గంజాయితో పాటు గంజాయిని తరలిస్తున్న ట్రాక్టర్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టు కు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వివరాలను వెల్లడిస్తూ పోలీసులు అరెస్టు చేసిన నిందితుడు కిలో లక్ష్మీ నారాయణ (24),పాతకోట, వైరామవరం మండలం, తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం. మరో నిందితుడు అల్లూరి సీతారామరాజు జిల్లా కు చెందిన కిలో నారాయణ ఆదేశాల మేరకు నిందితుడు ఈ నెల 17 వ తారీఖున ఒడిషా రాష్ట్రం , చితరకొండ మండలంకు చెందిన నాటుగురు వద్ద మూడు వందల ముప్పై ఎనిమిది కిలోల గంజాయిని 96 ప్యాకేట్లుగా మార్చి, వాటి ఎవరికి అనుమానం రాకుండా వుండేందుకు ట్రాక్టర్ ట్రాలీ అడుగు బాగంలో రహస్యం ఒక డబ్బాను ఏర్పాటు చేసిన అందులో గంజాయి ప్యాకేట్లను భద్రపర్చి వాటిని ట్రాక్టర్లో ధారకొండ నుండి కామా రెడ్డి జిల్లా, బికనూర్ మండలం వద్దకు , భద్రాచలం, ములుగు , హనుమకొండ , సిద్దిపేట మీదుగా చెరవసే క్రమంలో పోలీసులకు అందిన సమాచారం నిన్నటి రోజున పోలీస్ అధకారుల ఆదేశాల మేరకు హసన్ పర్తి ఎస్.ఐ దేవేందర్ రెడ్డి హసన్ పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో అనంతర సాగర్ క్రాస్ రోడ్ వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా అనుమానస్పదంగా వస్తున్న ట్రాక్టర్ ను పోలీసులు తనిఖీ చేయగా ట్రాలీ అడుగు భాగంలో రహస్యంగా ఏర్పాటు చేసిన డబ్బా లో గంజాయి ప్యాకట్లను గుర్తించిన పోలీసులు గంజాయిని అక్రమ రవాణాకు పాల్పడుతున్న ట్రాక్టర్ డ్రైవర్ ను పోలీసులు అదుపులోకి తీసుకోని విచారించగా నిందితుడు నేరాన్ని అంగీకరించాడు. నిందితుడుకి గంజాయి తీసుకరమ్మని చెప్పిన వ్యక్తితో పాటు గంజాయిని అందజేసిన వ్యక్తులు ఇరువురు ప్రస్తుతం పరారీలో వున్నారు. గంజాయిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన తెలంగాణ యాంటీ డ్రగ్స్ వరంగల్ విభాగం ఏసీపీ సైదులు, కాజీపేట ఏసీపీ తిరుమల్ , తెలంగాణ యాంటీ డ్రగ్స్ వరంగల్ విభాగం ఇన్స్ స్పెక్టర్ సురేష్ , హసన్ పర్తి ఇన్స స్పెక్టర్ చేరాలు ఎస్. ఐ దేవేందర్ రెడ్డి, రవితో పాటు ఇతర పోలీస్ సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు. ఈ మీడియా సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, ఏసీపీలు దేవేందర్ రెడ్డి, నందిరాం నాయక్ పాల్గొన్నారు.



## నేడు శ్వేతార్కలో సంకష్టహరచతుర్థి పూజలు



**హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 20 (పీసీడబ్ల్యూ న్యూస్):** కాజీపేట స్వయంభు శ్రీ శ్వేతార్క మూల గణపతి దేవాలయ దివ్య క్షేత్రంలో నేడు (శనివారం) సంకష్టహర చతుర్థిని పురస్కరించుకొని దేవాలయంలో ఉదయం ఆరు గంటలకు పాలభిషేకం ప్రాతక్కాల అర్చన అనంతరం నిత్య సహస్ర మొదక హోమము అనంతరం ద్వారా బంధనమ్ సాయంత్రం నాలుగు గంటలకు దూర్వా, లాజలతో హోమం అనంతరం మహా బస్బాభిషేకం అనగా విభూతి తో అభిషేకం అలంకరణ స్వామి వారి ఉత్సవమూర్తులను పురవీధుల్లో ఊరేగింపు తర్వాత స్వామివారికి సప్త హారతి వీక్షణం భక్తులందరికీ తీర్థప్రసాధితరణ అన్నదానం జరుగును పూర్తి వివరాలు కోసం 9347080055 సంప్రదించాలని ఒక ప్రకటనలో తెలిపారు.

## వర్ధన్నపేట నియోజకవర్గ యువతీ యువకులకు అంబేద్కర్ క్లాసెస్



**హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** వర్ధన్నపేట నియోజకవర్గ పరిధిలోని యువతి యువకుల కోసం ఒక గొప్ప ఆలోచనతో అంబేద్కర్ ఈ క్లాసెస్ రూపంలో మీ ముందుకు తీసుకు వస్తున్నాను క్రింద దానికి సంబంధించిన లింక్స్ పంపిస్తున్నానని, ఆ లింక్ ఓపెన్ చేసుకొని అందులో రిజిస్టర్ అయి మీ సమాచారాన్ని తెలియజేస్తే మీకు అతి త్వరలో అంబేద్కర్ ఈ క్లాస్ రూపంలో మీరు ప్రిపేర్ అయ్యే గ్రూప్స్, సంబంధిత పోటీ పరీక్షలకు ఉచితంగా అంబేద్కర్ ఈ క్లాస్ శిక్షణ తరగతులను మీకు ఏర్పడడం చేయడం జరిగింది. కావున ఈ గొప్ప అవకాశాన్ని వర్ధన్నపేట పరిధిలోని యువతి యువకులు సద్వినియోగపరుచుకోవాలని ఒక ప్రకటనలో కోరారు.


## పిడుగుపాటుతో కొడుకు మృతి తల్లికి తీవ్ర గాయాలు



**గార్ల, సెప్టెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాద్ జిల్లా ఇల్లందు నియోజక వర్గం గార్లమండల పరిధిలోని పాత పోచారం గ్రామానికి చెందిన అల్లం కోటేశ్వరమ్మ తన కుమారుడు వారి కున్నటువంటి వ్యవసాయ క్షేత్రంలో మిర్చి నాటుతున్న సమయంలో ఉరుములు పిడుగులతో వచ్చిన వానకు అదే సమయంలో పిడుగు పడటంతో అక్కడే ఉన్న అల్లం కోటేశ్వరమ్మ కు తీవ్ర గాయాలు గాయాలు అవ్వగా తన కుమారుడు అల్లం ప్రవీణ్ అక్కడికక్కడే మృతి చెందాడు.

## తాటి చెట్టు పైన పిడుగు... మాడిపోయిన మహావృక్షం

**తొర్రూరు ప్రతినిధి, సెప్టెంబర్20(పిసిడబ్ల్యూ న్యూస్):** శుక్రవారం రాత్రి 7.30 గంటలకు ఉరుములు మెరుపులతో పాటు వచ్చిన వర్షం గ్రామం పక్కనే తాటి చెట్టు పైనపడిన పిడుగు తాడిచెట్టు కాలిపోతున్న దృశ్యాలను వీక్షించవచ్చు. వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండలం చెన్నారం గ్రామం గ్రామానికి 200 మీటర్ల దూరంలో ఉన్న తాటి చెట్టు సమీపంలో ఉన్న ఇంటి యజమాని సిరివోలు సుధాకర్ చిత్రాన్ని తన కెమెరాలు బంధించి పి సి డబ్ల్యూన్యూస్ జర్నలిస్టు మనోర స్వామికి అందజేశారు. వర్షాకాలం వచ్చిందంటేనే ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు పడుతూ ఉంటాయి. భయంకర శబ్దాలు చేస్తూ పిడుగులు ఎత్తైన చెట్ల పైన తాటి చెట్టు,కొబ్బరి చెట్టు,మర్రి చెట్టు, మరికొన్ని చెట్లపై పిడుగులు వేస్తూ ఉంటాయి. అదే సమయంలో పొలం పని చేసుకుని రైతులు గాని,కూలీలు కానీ,పశువులు కానీ భారీ వృక్షాల కిందికి వెళ్ళేటప్పుడు అనుకోకుండా పిడుగు పడిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. గ్రామాలకు సమీపంలో పిడుగులు పడితే ప్రవహించే విద్యుత్ సరఫరా తో అదే సమయంలో నడుస్తున్న టీవీలు కానీ, సెల్ ఫోన్ చార్జింగ్ గాని, పిడుగుపాటుకు కాలిపోయే అవకాశాలు ఉన్నాయి. భారీ ఉరుముల శబ్దం వచ్చినప్పుడు విద్యుత్ తో పని చేసే ఏ వస్తువు కూడా ఆన్ లో ఉండకుండా జాగ్రత్త పడాల్సిన అవసరం ఉంది.



## బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి



**పెద్దపల్లి, సెప్టెంబర్ 20 (పీసీడబ్ల్యూ న్యూస్):** అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన కామారెడ్డి బీసీ డిక్లరేషన్ తక్షణమే అమలు చేయాలని బీసీ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య ఆదేశాల మేరకు జాతీయ బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నోమూరి శ్రీధర్ ఆద్వర్యంలో పెద్దపల్లి జిల్లా కలక్టరేట్ ముందు శుక్రవారం నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా నోమూరి శ్రీధర్ మాట్లాడుతూ తక్షణమే కులగణన చేపట్టి స్థానిక సంస్థల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణశ్రీ కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బిసి విద్యార్థి సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మల్యాల సంజీవ్ గౌడ్, జాతీయ బీసీ యువజన సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు నొమూరి శ్రీధర్, అలువాల రాజేందర్, రంగు రాజేశం, నారగోని శివకుమార్ గౌడ్, వేల్పుల నాగసూర్య, మేకల సాయి ప్రణయ్, కొక్కుల అభినయ్, దాసరి శ్రీనివాస్, అడ్డగుంట అభిలాష్, తదితరులు పాల్గొన్నారు.

## పెళ్లి వేడుకల్లో పాల్గొన్న సూడ చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్



**కరీంనగర్ టౌన్, సెప్టెంబర్ 20(పిసిడబ్ల్యూ న్యూస్):** నగరంలోని హుస్సేనిపురలో గల నేషనల్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్లో జరిగిన (నిఖా) పెళ్లి వేడుకలో పాల్గొన్న సూడ చైర్మన్ కోమటి రెడ్డి నరేందర్ రెడ్డి, పెళ్లి వేడుకలో పాల్గొని నవదంపతులకు ఆశీర్వదమిచ్చారు, ఈ పెళ్లి వేడుకలో కోమటి రెడ్డి నరేందర్ రెడ్డితో పాటు నగర కాంగ్రెస్ పార్టీ నాయకులు, మైనార్టీ సెల్ తాజాద్దీన్, ఎస్టీ సెల్ శ్రావణ్ నాయక్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, మరియు 27వ డివిజన్ నగర కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ మొహమ్మద్ అబ్దుల్ బారి, మొహమ్మద్ బషీర్, ఖలీల్, హాజీ, జాఫర్, జమీల్, తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల సమావేశానికి ఆహ్వాన పత్రాలు అంద చేయుట

### - ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్



**నడికూడ, సెప్టెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** నడికుడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందంతో ప్రతి నెల మూడవ శనివారం జరిగే తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశానికి ఈసారి వినూత్నంగా తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి సమావేశ ఆహ్వాన పత్రములు అందజేయడం జరిగింది. రేపటి సమావేశాన్ని విజయవంతం చేయాలని మీ పిల్లల భవిష్యత్తు కోసం ఒక్క గంట సమయం కేటాయించి మీ అమూల్యమైన సూచనలు, సలహాలు ఇచ్చి పాఠశాల అభివృద్ధికి తోడ్పడగలరని ఈ సందర్భంగా తల్లిదండ్రులతో అన్నారు. ఉపాధ్యాయులు బత్తుల రవీందర్, అంగన్వాడీ టీచర్స్ భీముడి లక్ష్మి,నందిపాటి సంధ్య, విద్యా వాలంటీర్ జ్యోతి, బాబురావు, ఐఇఆర్పి రమేష్ పాల్గొన్నారు.

## నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష

**చిట్యాల, సెప్టెంబర్ 20 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఘనపురం మండల పరిధిలోని ఓ గ్రామానికి చెందిన (బాధితురాలైన మైనర్ బాలిక తండ్రి) ఇచ్చిన దరఖాస్తు మేరకు నిందితుడైన ఎలబద్రి సురేశ్ తండ్రి: సారయ్ గ్రామం: పోనగండ్ల, రేగొండ మండలం అప్పటి SI శ్రీ. ఎస్. రాజన్ బాబు ఘనపురం (ములుగు) పోలీసు స్టేషన్ నందు కేసు నంబరు 113/2020 రేప్ మరియు పోక్సో చట్టాల ప్రకారం నమోదు చేశారు. భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, ఇన్వెస్టిగేషన్ పూర్తి చేసి చార్జ్ షీట్ కోర్టులో ఫైల్ చేసినారు. ట్రయల్ సమయంలో ఏ సంపత్ రావు, ఎస్డిపిఓ, భూపాలపల్లి ప్రస్తుత చిట్యాల సీఐ డీ. మల్లేశ్, మరియు ప్రస్తుత ఘనపురం ఎస్సై ఆర్. అశోక్ ప్రత్యేక చొరవ తీసుకొని సకాలంలో సాక్షులను పి శ్వేత, కోర్ట్ డ్యూటి ఆఫీసర్ ద్వారా కోర్టు లో ప్రవేశపెట్టగా, విచారించిన పోక్సో కేసుల ప్రత్యేక కోర్ట్ జడ్జి పి. నారాయణ బాబు సదరు నిందితుడికి ఈ రోజు శుక్రవారం అనగా తేదీ 20.09.2024 రోజున 20 సంవత్సరాల జైలు శిక్ష మరియు రూ. 10,000/- జరిమానా విధించినారు.

# ఇందిరా మహిళా శక్తి యూనిట్ల గ్రౌండింగ్‌కు పకడ్బందీ చర్యలు

**● ఎన్‌పిఏ 1.5% లోపు ఉండే విధంగా చూసుకోవాలి ● ఇందిరా మహిళా శక్తి ప్రోగ్రాం అమలు పై రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి, సెప్టెంబర్ 20(పిసిడబ్ల్యూ న్యూస్):** జిల్లాలో ఇందిరా మహిళా శక్తి యూనిట్ల గ్రౌండింగ్‌కు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇందిరా మహిళా శక్తి ప్రోగ్రాం అమలు పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద నిర్దేశించిన 12 రకాల వివిధ వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు సంబంధించి మండలాల వారీగా పురోగతి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మన జిల్లాలో మొత్తం 8569 వ్యాపార యూనిట్ల ఏర్పాటు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 3791 యూనిట్ల ఏర్పాటు చేశామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రూపొందించిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పాడి పశువులు, మీ సేవా కేంద్రాలు, కుటీర పరిశ్రమలు, పౌల్ట్రీ, ఆహార శుద్ధి కేంద్రాలు, సోషల్ మొబిలైజేషన్ మొదలగు రంగాలలో మహిళలు వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు అవసరమైన సలహాలు ఇతర సహాయ సహకారాలను జిల్లా యంత్రాంగం అందిస్తుందని అన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 2156 కుటీర పరిశ్రమలు, 6 ఆహార శుద్ధి కేంద్రాలు, 141 పౌల్ట్రీ యూనిట్లు, 4 పౌల్ట్రీ మదర్ యూనిట్లు, 1484 సోషల్ మొబిలైజేషన్ యూనిట్ల ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు అమ్మ క్యాంటీన్లు, మీసేవ కేంద్రాలు, పాడి పశువుల యూనిట్లు మహిళా సంఘాల ద్వారా ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద గ్రౌండ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. స్వశక్తి మహిళా సంఘాలకు ప్రస్తుత సంవత్సరం నిర్దేశించిన బ్యాంకు లింకేజ్ రుణాలను సకాలంలో అందించాలని అన్నారు. మహిళా సంఘాల ఎన్.పి.ఏ 1.5 శాతం లోపు ఉండే విధంగా చూసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కే.రవిందర్ రాథోడ్, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రవికుమార్, డిపిఎం, ఏపిఎం లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మన దేశంలో " అశోక చక్రవర్తి " జయంతి ఎందుకు జరుపుకోరు..??



**కరీంనగర్ జిల్లా, సెప్టెంబర్ 20 (పీసీడబ్ల్యూ న్యూస్):** ఎంత ఆలోచించినా "సమాధానం" దొరకలేదు కదా! మీరు ఈ " చారిత్రక విషయాలను " కూడా పరికించండి! అశోక చక్రవర్తి తండ్రి పేరు - బిందుసార గుప్త, తల్లి పేరు - సుభద్రణి ప్రపంచవ్యాప్తంగా ఉన్న చరిత్రకారులు "గొప్ప చక్రవర్తి" అని పిలుచుకునే " అశోక చక్రవర్తి " యొక్క రాజ చిహ్నం " అశోక చక్రం " ను భారతీయులు తమ జెండాలో ఉంచారు. "చక్రవర్తి" రాజ చిహ్నం " చార్ముఖి సింహం "ను భారతీయులు "జాతీయ చిహ్నం" గా పరిగణిస్తారు మరియు ప్రభుత్వాన్ని నడుపుతున్నారు మరియు "సత్యమేవ జయతే" ని స్వీకరించారు. అశోక చక్రవర్తి పేరు మీద ఉన్న సైన్యం యొక్క అత్యున్నత యుద్ధ గౌరవం "అశోక చక్రం". ఇంతకు ముందు లేదా తర్వాత ఇలాంటి రాజు లేదా చక్రవర్తి లేరు... "అఖండ భారత్" (నేపాల్, బంగ్లాదేశ్, మొత్తం భారతదేశం, పాకిస్తాన్ మరియు ఆఫ్ఘనిస్తాన్) యొక్క విస్తారమైన భూభాగాన్ని ఒంటరిగా పాలించిన చక్రవర్తి. అశోక చక్రవర్తి కాలంలో "23 విశ్వవిద్యాలయాలు" స్థాపించబడ్డాయి.ఇందులో తక్షశిల, నలంద, విక్రమశిల, కాందహార్ మొదలైనవి ప్రముఖమైనవి. ప్రపంచనలుమూలల నుంచి విద్యనభ్యసించడానికిఇక్కడికి వచ్చేవారు. "చక్రవర్తి" పాలనను ప్రపంచంలోని మేధావులు మరియు చరిత్రకారులు భారతీయ చరిత్రలో అత్యంత " స్వర్ణయుగ కాల "గా పరిగణిస్తారు. "అశోకచక్రవర్తి" యొక్క పాలనలో భారతదేశం "విశ్వ గురువు". గా భాసిల్లింది భారతదేశం " బంగారు పక్షియై " పరిఢవిల్లింది. ప్రజలందరూ సంతోషంగా మరియు వివక్ష లేకుండా ఉన్నారు. వీరి హయాంలో అత్యంత ప్రసిద్ధ హైవే " గ్రేడ్ ట్రంక్ రోడ్ " వంటి అనేక హైవేలునిర్మించబడ్డాయి. 2,000 కిలోమీటర్ల మేర మొత్తం "రోడ్డు"కి ఇరువైపులా చెట్లు నాటబడ్డాయి. "సరస్సులు" నిర్మించబడ్డాయి. జంతువుల కోసం కూడా తొలిసారిగా " వైద్యగృహాలు " (ఆసు పత్రులు) ప్రారంభించబడ్డాయి.చంపడం ఆగిపోయింది. అలాంటి" గొప్ప చక్రవర్తి అశోకుని" జన్మది నాన్ని తన దేశమైన భారతదేశంలో ఎందుకు జరుపు కోలేదు?? లేదా ......సెలవు దినంగా ఎందుకు ప్రకటించలేదు?ఈ జన్మదిన వేడుకలు జరుపుకోవాల్సిన పౌరులు తమ చరిత్రను మరచిపోవడం బాధాకరం, తెలిసిన వారు ఎందుకు జరుపుకోకూడదో తెలియడం లేదు?? గెలిచినవాడు చంద్ర గుప్తుడు అని కాకుండా "గెలిచినవాడు అలెగ్జాండర్" ఎలా అయ్యాడు?? చంద్రగుప్త మౌర్యుని ప్రతా పం చూసి అలెగ్జాండర్ సైన్యం యుద్ధానికి నిరాకరించిందని అందరికీ తెలుసు. చాలా ఘోరంగా వారి నైతికత దెబ్బతింది మరియు అలెగ్జాండర్ "వెనుదిరగవలసి వచ్చిందిఈ " చారిత్రక తప్పిదాన్ని " సరిదిద్దడానికి మనమందరం కలిసి ప్రతిజ్ఞ చేద్దాం.వర్ధిల్లాలి భారతి యశస్సుఉప్పొంగాలి పునర్వైభవ తేజస్సు

## మృతుల కుటుంబాలను కలిసి పరామర్శించిన ఎమ్మెల్యే జీఎస్ఆర్



**టేకుమట్ల, 20(పిసిడబ్ల్యూ న్యూస్):** టేకుమట్ల మండలంలోని గ్రామాలలో ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబాలను భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ నాయకులతో కలిసి పరామర్శించారు.వెలిశాల గ్రామానికి చెందిన బొడ్డు సమ్మయ్య.పంగిడిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కోశాని మహేందర్ తల్లి, గరిమిళ్ళపల్లి గ్రామానికి చెందిన సారమ్మ బండపల్లి గ్రామానికి చెందిన నూకల రాజయ్య.లు ఇటీవల వివిధ కారణాలతో మరణించడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మృతుల కుటుంబాలను పరామర్శించి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకుని సంతాపం వ్యక్తం చేశారు.ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్,మాజీ జడ్పీటిసి పులి తిరుపతి రెడ్డి,ప్రధాన కార్యదర్శులు దాసారపు సదానందం,బండి రవీందర్.పొన్నం సాంబయ్య.ఉపాధ్యక్షుడు మాధం కొమురయ్య,మోతే రాజమౌళి. మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్.కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు బొడ్డు తిరుపతి,బీసీ సెల్ మండల అధ్యక్షుడు తోడేటి కుమార్.వీవర్స్ జిల్లా అధ్యక్షుడు ఆడెపు సంపత్,బొల్లికొండ రాజయ్య,చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ నల్లబెల్లి విజేందర్,నాయకులు కత్తి సంపత్,తోట గట్టయ్య,సట్ల కొమురయ్య,సంగి రవి,కొయ్యల చిరంజీవి,కూర రాజిరెడ్డి,గునిగంటి మహేందర్, వంగ నరేష్.దొంతుల శ్రీనువాస్,అమ్ము తిరుపతి.వంగ కుమారస్వామి.కోరే చంద్రమౌళి,స్వామి రావు, రామారావు.మాదాసి మహేందర్,పంజాల రవి.పొన్నం తిరుపతి.అందె కుమార్,తీగల మలహలరావు. అబ్బ అశోక్. తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెస్సార్ ప్రియ శిష్యుడు సమ్మిరెడ్డి, వారిద్దరి అనుబంధం చిరస్మరణీయం

**● స్వర్గీయ సమ్మి రెడ్డి సంస్కరణ సభలో ఎమ్మెస్సార్ మనువడు రోహిత్ రావు...**



**జమ్మికుంట, సెప్టెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** జమ్మికుంట మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ స్వర్గీయ సమ్మిరెడ్డి ఇటీవల గుండె పోటుతో హఠాన్మరణం చెందిన విషయం విధితమే ఈ విషయమై సమ్మిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించడానికి టీపీసీసీ నూతన చైర్మన్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జమ్మికుంటలోని సమ్మిరెడ్డి నివాసంలో సమ్మిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ నేపథ్యంలో హుజురాబాద్ విచ్చేసిన టీపీసీసీ నూతన చైర్మన్ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని గజమాలతో స్వాగతం పలికిన మేనేని రోహిత్ రావు ఆ తర్వాత నిర్వహించిన స్వర్గీయ సమ్మిరెడ్డి సంస్కరణ సభలో ప్రసంగిస్తూ ఎమ్మెస్సార్ కుటుంబానికి అత్యంత ఆత్మీయుడు సమ్మిరెడ్డిని, ఎమ్మెస్సార్ కి సమ్మిరెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని, సమ్మి రెడ్డి తారసపడిన ప్రతిసారి తాత దివ్య ఆశీస్సులతో తాతగారిలాగే మంచి నాయకుడు అవుతావని దీవించేవారని తెలుపుతూ సమ్మిరెడ్డి మరణం వ్యక్తిగతంగా ఎమ్మెస్సార్ కుటుంబానికి తీరని లోటని తెలుపుతూ వారి కుటుంబానికి ఎమ్మెస్సార్ కుటుంబం ఎల్లవేళలా అండగా ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు.

## ఇక డిజిటల్ రేషన్ కార్డుల జారీకి సర్కార్ కసరత్తు...

**● మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ...**



**మానకొండూర్, సెప్టెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ వ్యాప్తంగా అర్హులైన కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం త్వరలో డిజిటల్ రేషన్ కార్డులను అందించనున్నదని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంతోకాలంగా ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న కొత్త రేషన్ కార్డుల పంపిణీకి మార్గం సుగమమైం దని,రాష్ట్ర ప్రభుత్వం ఈ దిశగా కసరత్తు ప్రారంభించిందని ఆయన పేర్కొన్నారు. వచ్చే అక్టోబర్ 2వ తేదీ నుంచి కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు స్వీకరణ చేపడుతారని, రేషన్ కార్డు లేని వారు దరఖాస్తు చేసుకుంటే అక్టోబర్ మాసాంతంలోగా అర్హుల జాబితాను ప్రకటించి లబ్ధిదారులకు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన వివరించారు. గ్రామీణ ప్రాంతాల వారికి లక్షా 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి రెండు లక్షల వార్షిక ఆదాయం కలిగిన కుటుంబాలు రేషన్ కార్డులు పొందేందుకు అర్హులని, అలాగే వార్షికాదాయ పరిమితితో పాటు ఏడున్నర ఎకరాల మెట్ట, మూడున్నర ఎకరాల తడి భూమి ఉన్నవారు కూడా రేషన్ కార్డులకు అర్హులేని ఆయన వివరించారు. ఎస్సీ సక్సేనా కమిటీ సిఫారసులకు అనుగుణంగా రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం చేపడుతుందని ఎమ్మెల్యే డాక్టర్ సత్యనారాయcణ తెలిపారు. రేషన్ కార్డుల పంపిణీతో అర్హులైన పేద కుటుంబాలకు మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు.

## ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా పద్మభూషణ్ డాక్టర్ ఏఎస్ రావు 110 వ జయంతి

**కాప్రా, సెప్టెంబర్ 20 (పిసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్, విజ్ఞాన దర్శిని, డాక్టర్ ఏఎస్ రావు విజ్ఞాన వేదిక, భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సంయుక్తంగా 20 9 2024 ఉదయం 10 గంటలకు కమలానగర్ సిఐటియు ఆఫీసు మీటింగ్ హాల్లో పద్మభూషణ్ డాక్టర్ ఏఎస్ రావు గారి 110 వ జయంతి సందర్భంగా నివాళి కార్యక్రమం మరియు డాక్టర్ ఏఎస్ రావు విజ్ఞానోత్సవాలు ప్రారంభ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ కాలేజీల నుండి విద్యార్థులు అత్యధిక శాతం హాజరయ్యారు. సభా వేదిక మీదకి అతిథులను స్ఫూర్తి గ్రూపు నాయకులు జి శివరామకృష్ణ ఆహ్వానించారు. డాక్టర్ ఏఎస్ రావు గారి చిత్రపటానికి ముఖ్య అతిథి విజ్ఞాన దర్శిని వ్యవస్థాపకులు టి రమేష్ పూలమాలవేసి నివాళులు అర్పించారు. ముందుగా డాక్టర్ ఏఎస్ రావు విజ్ఞానోత్సవాలు ప్రణాళికను రమేష్ గారు విజ్ఞానోత్సవాలు ఏ ఎస్ రావు గారు పుట్టినరోజు సెప్టెంబర్ 20 నుండి వర్ధంతి అక్టోబర్ 31 వరకు నిర్వహించాలని ప్రణాళిక విడుదల చేశారు.అధ్యక్షత వహించిన డాక్టర్ ఏఎస్ రావు విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి పి.బి చారి మాట్లాడుతూ డాక్టర్ ఏఎస్ రావు గారు బాల్యం నుండి కడు పేదరికంలో మగ్గి,ముఖ్యంగా చదువు కోసం తపన పడ్డారని చెప్పారు. చదువు కోసం వారాలబ్బాయిగా ఉన్నారు. ముఖ్యంగా నాడు టెక్నాలజ్జీ అభివృద్ధి కాని దశలో అలాగే ఎటువంటి అభివృద్ధి కాని దశలో కూడా శాస్త్ర సాంకేతిక పురోగతిని ముందుకు నడిపించారని చెప్పారు. ప్రజలలో నేటి పాలకులు మూఢనమ్మకాలను పెంచి పోషిస్తున్నారని అది చాలా నష్టదాయకమని అన్నారు. నేడు చాలా మంది పిల్లల్లో కాళ్లకు నల్ల దారాలు కట్టుకొని దిష్టి అని చెప్తున్నారు. అది ఏమాత్రం సరి కాదని దృష్టి ఎలా ఏర్పడుతుందో అది ఎలా ప్రభావం చూపలేదో వివరంగా చెప్పారు. డాక్టర్ ఏ ఎస్ రావు గారి గురించి మనందరం తెలుసుకొని ఆయన చెప్పిన సైంటిఫిక్ టెంపర్ జ్ఞానాన్ని అందరికీ అందించాలని అన్నారు. విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంతోష్ గారు మాట్లాడుతూ డాక్టర్ ఏ ఎస్ రావు గారు చూపిన బాటలో ఎస్ఎఫ్ఐ నడుస్తుందని చదువుకై పోరాడు, చదువుతూ పోరాడు అని నినాదంతో చదువు యొక్క ప్రాధాన్యతను ఎల్లప్పుడూ విద్యార్థుల్లో కలిగిస్తుందని అన్నారు. స్ఫూర్తి గ్రూపు బాధ్యులు గొడుగు యాదగిరిరావు మాట్లాడుతూ విజ్ఞానోత్సవాల ప్రతి కాలేజీ స్కూల్లోనూ బస్తీలలోనూ ఎస్ రావు గారి సినిమాను ప్రదర్శించడం, అలాగే సైంటిఫిక్ టెంపర్ ను ప్రచారం చేయటం, మూఢనమ్మకాలు వ్యతిరేకంగా వివరించటం, సెమినార్లు ఎగ్జిబిషన్లు విద్యార్థులకు వివిధ రకాల పోటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. చివరగా గొడుగు యాదగిరిరావు వందన సమర్పణ చేశారు. విద్యార్థులు,సభికులు అందరూ డాక్టర్ ఏఎస్ రావు గారి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శ్యామ్ రావు, నిఖిల్, మాథ్యూస్, శ్రీమన్నారాయణ, జి శివరామకృష్ణ, జయరాజ్, రుక్కయ్య, శ్రీనివాసరావు, శ్రీనివాస్, బీడీఎల్ సత్యనారాయణ, డైరెక్టర్ రఘు, గిరీష్, వెంకట రమణయ్య శ్రీమతి శోభ, కోమటి రవి, ఆర్ ఎస్ ఆర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## టీడబ్ల్యు పిఏఏ, టిఏఎస్ ఎస్ చిత్రకారుల జేఏసీ ఆధ్వర్యంలో వరద బాధిత చిత్రకారులకు చేయూత




**ఖమ్మం, సెప్టెంబర్ 20 (పీసీడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** ఖమ్మం పట్టణంలో మొన్న వచ్చినటువంటి వరదల కారణంగా అనేక కుటుంబాలు పూర్తిస్థాయిలో నష్టపోయారు . నష్టపోయిన కుటుంబాలలో ఖమ్మం పెయింటింగ్ చిత్రకారుల (ఆర్టిస్ట్) కుటుంబాలు అనేకంగా ఉన్నాయి . చిత్రకలనే నమ్ముకొని జీవనం సాగిస్తున్నటువంటి కళాకారుల బతుకుల్లో కన్నీరే మిగిలింది . ముంపు ద్వారా నష్టపోయిన చిత్రకారుల కుటుంబాలను ఆదుకోవడం కోసం రాష్ట్ర నలమూలల నుంచి చిత్రకారులు మేము సైతం నీకోసం అని కొంత విరాళాలను సేకరించి ప్రతి బాధిత కుటుంబానికి అర క్వింటా బియ్యం , నెలరోజులకు సరిపడా నిత్యావసర సరుకులు ఆ చిత్రకారుల కుటుంబాలకు అందజేసి చేయూతను అందించారు . ఈ సందర్భంగా చిత్రకళ జేఏసీ రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వ భాగస్వామ్యంలో కీలకపాత్రను పోషిస్తున్నటువంటి మా చిత్రకలను ప్రోత్సహించడంలో ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని ఇతర వృత్తి కళాకారులను గుర్తించినట్లుగా వారికి కేటాయించిన కార్పొరేషన్ నిధులను ఎలాగైతే చేస్తున్నారో కళనే నమ్ముకుని జీవిస్తున్నటువంటి లక్షలాది కుటుంబాలు దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నాయని కావున ఇకనైనా మా కళాకారులను గుర్తించి మాకంటూ ప్రత్యేకమైన కార్పొరేషన్ ఏర్పాటు చేసి మా సంక్షేమానికి తక్షణమే 1000 కోట్ల బడ్జెట్ను కళాకారులకు నిధులు విడుదల చేసి ఉపాధి కోల్పోతున్న చిత్రకళా కార్మికులకు తక్షణమే పని కల్పించి వారి కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . ఇండ్లు లేని చిత్రకారులకు స్థలం కేటాయించి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని , చిత్రకళా రంగంలో అనేక సేవలందించిన కళాకారులు వయసు మీద పడి పని చేయలేని పరిస్థితిలో ఉన్నారు 50 సంవత్సరాలు దాటిన కళాకారులకు పెన్షన్ రూపంలో ప్రభుత్వం ఆదుకోవాలని , చిత్ర కళాకారుల కుటుంబాల పిల్లలకు కార్పొరేషన్ స్థాయిలో ఉచిత విద్యను అందించాలని , విద్య హక్కు చట్టం ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో డ్రాయింగ్ టీచర్లను భక్తి చేయాలని , ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో చిత్రకారులకు ఉన్న అవకాశాలను ప్రతిదీ గుర్తించి వారికి కల్పించి వారిని ఆదుకోవాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు . ప్రభుత్వాలు మమ్మల్ని గుర్తించని ఎడల మా జేఏసీ ఆధ్వర్యంలో ఉధృతమైన పోరాటాలు కొనసాగిస్తామని తెలియపరిచారు . ఈ కార్యక్రమంలో చిత్రకళ జేఏసీ రాష్ట్ర నాయకులు రాష్ట్ర అధ్యక్షులు తాళ్లపల్లి రాజేశ్వర్ , రాష్ట్ర అధ్యక్షులు గాజుల శ్రీరామ్ , రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మీసాల నాగేశ్వరరావు , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంజి వార్ రామకృష్ణ , దాసరి సీతారాములు , కొత్తూరి మోహన్ , మైదం మల్లేష్ , కొమ్ము ప్రకాష్ , మాడిశెట్టి బాలకృష్ణ , దాసరి బిక్షం , జంగిలి భరత్ , కుసుంబ యాదన్ రావు , మానుమల్ల కిరణ్ , ఉపేంద్ర చారి , కళ్యాణం రవి , శరత్ , శరత్ , వీరభద్రం , షఫీ మరియు ఖమ్మం చిత్ర కళాకారులు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు .

## జర్నలిస్ట్ హౌసింగ్, వెల్ఫేర్ కమిటీ రాష్ట్ర కన్వీనర్‌గా వల్లాల వెంకటరమణ..

**- టియుడబ్ల్యూజె(ఐజేయు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు క్యాతం సతీష్, సామంతుల శ్యామ్.**



**చిట్యాల, సెప్టెంబర్ 20 (పీసీడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాఐజెయు అనుబంధ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం(టీయూడబ్ల్యూజే) జర్నలిస్ట్ హౌసింగ్, వెల్ఫేర్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ గా వల్లాల వెంకటరమణ ని నియమించడం పట్ల జయశంకర్ భూపాలపల్లి జిల్లా టీయూడబ్ల్యూజే(ఐజేయు)జిల్లా కమిటీ పక్షాన అభినందనలు తెలుపుతున్నామన్నారు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు క్యాతం సతీష్,సామంతుల శ్యామ్ ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో మాట్లాడుతూ హన్మకొండ జిల్లా శాయంపేట మండలం కొప్పుల గ్రామానికి చెందిన రమణ మూడు దశాబ్దాలకు పైగా జర్నలిజం వృత్తిలో కొనసాగుతున్నారు.జర్నలిస్టు సంఘంలో గతంలో ఉమ్మడి జిల్లా కార్యవర్గ సభ్యులుగా, సంయుక్త కార్యదర్శిగా, కోశాధికారిగా, నాలుగుసార్లు ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షునిగా పనిచేసారు. వివిధ పత్రికల్లో, మీడియాలో పనిచేసిన రమణ ప్రస్తుతం మన తెలంగాణ దినపత్రిక ప్రత్యేక ప్రతినిధిగా కొనసాగుతున్నారని, రాష్ట్ర కన్వీనర్ గా నియమించడం పట్ల మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ, ప్రధాన కార్యదర్శి రాంనారాయణ, ఇతర యూనియన్ పెద్దలకు భూపాలపల్లి జిల్లా టియుడబ్ల్యూజే(ఐజేయు) శాఖ తరపున కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఐజేయు రాష్ట్ర హెల్త్ కమిటీ మెంబర్ సామల శ్రీనివాస్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏటా వీరభద్రస్వామి, కోశాధికారి చింతల కుమార్ యాదవ్, ఐజేయు అనుబంధం జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష,కార్యదర్శులు సాంబయ్య, రమేష్ తో పాటు జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మస్జిదే అమర్ కేసిసి క్యాంప్ హుజురాబాద్...

**● నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక**

**హుజూరాబాద్, సెప్టెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్ పట్టణములోని కే సి సి క్యాంప్ ఆవరణములో మస్జిదే అమర్ నూతన కార్యవర్గం ఎన్నికలు శుక్రవారం రోజు నమాజు తర్వాత హుజురాబాద్ డివిజన్ మస్జిద్ ఈద్గా కబ్రాస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షుల అసోసియేషన్ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ఆధ్వర్యంలో శుక్రవారం మస్జిదే అమర్ కు శుక్రవారం నమాజ్ కు వచ్చిన ముస్లిం సోదరుల సమక్షంలో కెసిసి క్యాంపు ఆవరణములో ఉంటున్న ముస్లిం సోదరులను మస్జిద్ అమర్ నూతన కార్యవర్గానికి అందరూ అభిప్రాయముతో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అధ్యక్షులుగా మహమ్మద్ ఆబిద్ ఉపాధ్యక్షులుగా మహమ్మద్ దావత్ అలీ సిద్ధి జనరల్ సెక్రెటరీ మహమ్మద్ ఇమ్రాన్ జాయింట్ సెక్రెటరీ మహమ్మద్ ముజాహిద్ ట్రెజరర్ మొహమ్మద్ అఫ్జల్ కార్యవర్గ సభ్యులు మహమ్మద్ అబ్దుల్ రహీం మహమ్మద్ దావూద్ అలీ ఫాజిల్ మొహమ్మద్ జావిద్ మహమ్మద్ హర్షత్ మొహమ్మద్ ఇంతియాజ్ మహమ్మద్ షాహి నవాజ్ మొహమ్మద్ ద్ సోహెబ్ ఈ నూతన కార్యవర్గం ఈరోజు హుజురాబాద్ డివిజన్ మసీద్ అండ్ ఈద్గా కబ్రిస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షుల అసోసియేషన్ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ సమక్షంలో ఈ నూతన కార్యవర్గం ఏకగ్రీవముగా ఎన్నుకున్నారు.



## ఎన్సిసితో విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు: కల్నల్ సెంథిల్ రామాదురై




**మొగుళ్లపల్లి, సెప్టెంబర్ 20 (పీసీడబ్ల్యూ న్యూస్):** మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ మొగుళ్లపల్లిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఎన్ సి సి యూనిట్ ను పదవ తెలంగాణ బెటాలియన్ వరంగల్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ సెంథిల్ రామాదురై సందర్శించి. ఎన్సిసి శిక్షణకు కావలసిన మౌలిక సదుపాయాలు నిర్వహించాల్సినటువంటి రిజిస్టర్లు, రికార్డులను తనిఖీ చేశారు, విలువైన సూచనలు చేసి ప్రధానోపాధ్యాయుడు. ఎన్సిసి అధికారి గుండెల్లి రాజయ్యను అభినందించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో. ఎన్ సిసి విద్యార్థులతో మాట్లాడుతూ. ఎన్సిసి తో విద్యార్థిని విద్యార్థులకు, క్రమశిక్షణ దేశభక్తి, సోదర భావం, నాయకత్వ లక్షణాలు, శారీరక మానసిక ఆధ్యాత్మిక , జీవన విలువలతో కూడిన అంశాలను రెండు సంవత్సరాలలో శిక్షణ ఇస్తారు. వీటితోపాటు డ్రిల్లు ఆయుధ వినియోగం, ఆర్మీ జీవితం ఎలా ఉంటుందో, శిక్షణ ఇస్తారు, వీటితోపాటు ఏ సర్టిఫికెట్ యొక్క ఉపయోగాలను విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. పై చదువులకు విద్య ఉద్యోగాలలో రిజర్వేషన్ ఉపయోగపడుతుందని సూచించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పింగిలి విజయ్ పాల్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం ఎన్సిసి విద్యార్థులతో కమాండింగ్ ఆఫీసర్ ను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భాగ్యశ్రీ, వెంకన్న, సురేందర్, కళ్యాణి, అనిల్ కుమార్, రాజు, కుమారస్వామి, ప్రవీణ్, లలిత, పద్మ, విజయ భాస్కర్, శ్రీకళ, చందర్, స్పందన, అటెండర్ మజార్ బెటాలియన్ అధికారి. ప్రేమ్ శంకర్ సౌరస్య ఎన్సిసి విద్యార్థులు పాల్గొన్నారు.

## చట్టసభల్లో ఆమోదం పొందిందే సమాచారహక్కు చట్టం

**● సహ చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ కార్యదర్శి చంటి ముదిరాజ్**



**మొగుళ్లపల్లి, సెప్టెంబర్ 20(పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రజలే యజమానులుగా ప్రజలకు జవాబుదారీ తనంగా. చట్టసభల్లో ఆమోదం పొందిందే సమాచార హక్కు చట్టమని. స హ చట్టం పరిరక్షణ కమిటీ జాతీయ ప్రధాన కార్యదర్శి. చంటి ముదిరాజ్ అన్నారు. ఆయన ప్రజాధికారులకు గుర్తు చేస్తూ ప్రతీ సామాన్యుడు ప్రభుత్వాన్ని ప్రశ్నించే విధంగా ఏర్పాటయి చట్ట సభల్లో ఆమోదం పొందిన చట్టమే సమాచార హక్కు చట్టం. సమాచార హక్కు చట్టం 2005 అనేది అధికారులు ప్రజాప్రతినిధులు బాధ్యతగా భావించే చట్టం మాత్రమే కాదు ప్రశ్నించే ప్రతి పౌరుని హక్కు ఈ చట్టాన్ని సక్రమంగా అమలు జరగడానికి మరియు పౌర సమాచార అధికారుల నిర్లక్ష్యానికి వారికీ శిక్షలు, జరిమానాలను విధించే విదంగా పొందుపరచడం జరిగింది. అంతేకాకుండా ఈ చట్టానికి అనుబంధంగా కొన్ని చట్టాలు సెక్షన్లు అమలయ్యే విధంగా ఇతర చట్టాలు కూడా ఉన్నాయి. వీటన్నింటిని మా యొక్క సంస్థ ద్వారా ప్రజలకు, యువతకు వివిధ కార్యక్రమాల ద్వారా అవగాహన సదస్సుల ద్వారా ఆలోచింపజేసే విధంగా ప్రశ్నించే విధంగా ఇది మా హక్కు అని గ్రహించే విధంగా ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు.

## గురుకుల డిగ్రీ కళాశాలలో కామర్స్ విభాగం కెరియర్ గైడెన్స్ సెల్ వర్క్ షాప్



**ఖమ్మం, సెప్టెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో గురువారం కామర్స్ విభాగం కళాశాల కెరియర్ గైడెన్స్ సెల్ ఒకరోజు వర్క్ షాప్ నిర్వహించారు. హైదరాబాదుకు చెందిన “మీఠం ఐటీ టెక్నాలజీ” మేనేజింగ్ డైరెక్టర్ విశాల్ చేత ‘పవర్ బీఐ’ అనే అంశం మీద ఈ వర్క్ షాప్ నిర్వహించారు. విద్యార్థినులకు అభివృద్ధికరమైన మంచి వర్క్ షాప్ నిర్వహించినందుకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసశర్మ కామర్స్ విభాగం అధ్యాపకులను, హెచ్ఓడి సిజిసి కో–ఆర్డినేటర్ డాక్టర్ అమీనా కాతూన్, రత్నమాల, శశికళ, సునీత, సుమలత, స్వప్నను అభినందించారు. విద్యార్థినులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగపరుచుకోవాలని, ఫ్యూచర్ డెవలప్మెంట్ కి వినియోగించుకోవాలన్నారు. వర్క్ షాప్ అనంతరం ఈ కోర్సుకు సంబంధించిన సర్టిఫికెట్లను ప్రిన్సిపాల్ చేతులమీదుగా విద్యార్థినులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్, కామర్స్ విభాగం అధ్యాపకులు, ఇతర అధ్యాపకుల బృందం, కామర్స్ విద్యార్థినులు పాల్గొన్నారు.

## మాదిగల మేలుకొలుపు యాత్రను జయప్రదం చేయండి

**● మాదిగ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ కొడారి ధీరన్, మట్టె గురుమూర్తి**



**ఖమ్మం, సెప్టెంబరు 20 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** ఈనెల 19న మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో డాక్టర్ పిడమర్తి రవి నాయకత్వంలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కావాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన రాష్ట్రవ్యాప్త మాదిగల మేలుకొలుపు యాత్రను జయప్రదం చేయాలని మాదిగ జేఏసీ రాష్ట్ర నాయకులు కొడారి దీరన్, మట్టె గురుమూర్తి విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఖమ్మం పట్టణంలోని బాలాజీ నగర్ లో జరిగిన మాదిగ జేఏసీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో సంఘం రాష్ట్ర కన్వీనర్ కొడారి ధీరన్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత రాష్ట్రంలో అత్యధిక జనాభా గలిగిన మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కావాలని డిమాండ్ చేస్తూ డాక్టర్ పిడమర్తి రవి నాయకత్వంలో మాదిగ జేఏసీ ని ఏర్పాటు చేసి నిరంతరం జాతి హక్కుల కోసం పోరాటం చేస్తున్నామని అన్నారు. భారత అత్యున్నత న్యాయస్థానం ఎస్సీలలో ఉమ్మడి రిజర్వేషన్లను రాష్ట్రాలకు వర్గీకరించుకునే అవకాశం కల్పిస్తూ తీర్పును ఇవ్వడంతో పాతకాలం ఏబిసిడి వర్గీకరణకు దూరంగా జనాభా నిష్పత్తి ప్రకారం అన్ని కులాలకు సమన్యాయం కలిగేలా వర్గీకరణ చేపట్టాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మాదిగ జేఏసీ రాష్ట్ర నాయకులు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జ్ మట్టె గురుమూర్తి మాట్లాడుతూ 30 ఏళ్ల మాదిగ ఉద్యమం సుప్రీంకోర్టు తీర్పుతో విజయతీరాలకు చేరిందని ఎస్సీలలోని మరే కులానికి అన్యాయం జరగకుండా ప్రభుత్వం కులగనన చేపట్టి ఎవరి కులాభం జనాభా ఎంత ఉంటే వారికి అంత వాటా వచ్చేలాగా వర్గీకరణ విభజన చేయాలని డిమాండ్ చేశారు. మాదిగ జేఏసీ తలపెట్టిన మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ డిమాండ్ ను జిల్లాలను యూనిట్ గా తీసుకొని రిజర్వేషన్లను వర్గీకరించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో జరుగుతున్న మాదిగల మేలుకొలుపు యాత్రలో జాతి బిడ్డలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు ఆడెపు ఎల్లయ్య, కోండ్రు ఉపేందర్, భాస్కర్, మనోజ్ కుమార్, వంశీ, ప్రవీణ్,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ తండ్రి వర్ధంతికి హాజరైన చల్మెడ లక్ష్మినరసింహారావు...



**వేములవాడ, సెప్టెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** వేములవాడ పట్టణానికి చెందిన 27 వార్డు కౌన్సిలర్ గోలి మహేష్ తండ్రి శంకరయ్య మొదటి వర్ధంతి శుక్రవారం జరుగగా ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు హాజరయ్యారు. వారి వెంట పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, నాయకులు వాసాల శ్రీనివాస్, ఉమర్, రఫీక్ తదితరులు ఉన్నారు.

## పోలేపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా పదవి బాధ్యతలు చేపట్టిన బానోతు భీమా





**తొర్రూరు ప్రతినిధి,సెప్టెంబర్ 20 (పీసీడబ్ల్యు న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండల కేంద్రంలోని పోలేపల్లి గ్రామపంచాయతీలో గల ప్రాథమిక పాఠశాలలో గతంలో ఉన్న ఉపాధ్యాయులందరూ బదిలీపై వెళ్లారు. వారి స్థానాలలో వచ్చిన నలుగురు ఉపాధ్యాయులలో సీనియార్టీ ప్రకారం ప్రధానోపాధ్యాయుడిగా బానోతు భీమకు బాధ్యతలు అప్పగించారు. పాఠశాలకు నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులలో సహ ఉపాధ్యాయులైన స్వాతి,శ్రీనివాసరావు,సుమలత ఉన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు యతరాజారావు పార్కులో పోలీసులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్

**తొర్రూరు ప్రతినిధి,సెప్టెంబర్ 20 (పీసీడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండల కేంద్రంలోని యత రాజారావు పార్కులో 7.30గంటలకు పోలీసులతోపాటు, ఎలక్ట్రానిక్ మరియు ,ప్రింట్ మీడియా క్రికెట్ మ్యాచ్ ఉంటుందని ఒక ప్రకటన ద్వారా తొర్రూర్ ఎస్సై ఉపేందర్ తెలియపరిచారు. తొర్రూర్ సర్కిల్ పోలీస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అందరూ విధిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## మృతుడి కుటుంబానికి తోటి విద్యార్థుల ఆర్థిక సాయం...

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 20(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలమండలం పోలంపల్లి గ్రామానికి చెందిన దొబ్బల కుమార్(34) అనే వ్యక్తి ఇటీవల తీవ్ర అనారో గ్యంతో మృతి చెందాడు. దీనితో శుక్రవారం మృతుడు కుమార్ తో కలిసి చదువుకున్న చిన్ననాటి తోటి విద్యార్థులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించి 11,000 రూపాయల ఆర్థిక సహాయం అందించి వారి ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తమతో కలిసి చదువుకున్న చిన్న నాటి మిత్రుడు కుమార్ అకాల మరణం తీరని లోటు అని, ఆయన మరణం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేసి, ఘన నివాళులు అర్పించారు. తాము స్నేహితుని కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్య క్రమంలో శ్రీనివాస్, రాజు, లక్ష్మణ్, అజుముద్దీన్, తదితరులు పాల్గొన్నారు.



## వేధింపులు తట్టుకోలేక ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 20(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా: గన్నేరువరం మండల కేంద్రానికి చెందిన మంగళరాపు రాయమల్లు (45) సం, గురువారం రాత్రి 11.30 సమయంలో ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై తాండ్ర నరేష్ తెలిపిన వివరాల ప్రకారం పుల్లెల తిరుపతి, పుల్లెల ఆంజనేయులు, దొగ్గల అనసూర్య, దొగ్గల ప్రదీప్ అందరు కలిసి అగ్రికల్చర్ ల్యాండ్ విషయంలో మంగళరాపు రాయమల్లును వేధింపులకు గురిచేయడం వలన మృతి చెందినట్లు అతని భార్య మంగళరాపు రమ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తాండ్ర నరేష్ తెలిపారు.

## దుర్గం గుట్టపై కాకతీయుల రాతి కట్టడాలు అద్భుతం: కలెక్టర్

**- తాడ్వాయి, గోవిందరావుపేట్ మండలాల దట్టమైన అటవీ ప్రాంతంలో కట్టడాలను పరిశీలించిన కలెక్టర్ దివాకర్ టిఎస్**



**ములుగు జిల్లాఎ సెప్టెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** తాడ్వాయి దుర్గం గుట్ట పై ఉన్నా కాకతీయుల భారీ రాతి కట్టడాలు, తాడ్వాయి మండలంలోని బ్లాక్ బెర్రీ, ఐలాండ్ ప్రదేశాలు అద్భుతంగా ఉన్నాయని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ అన్నారు. శుక్రవారం తాడ్వాయి, గోవిందరావుపేట్ మండలాల లో దట్టమైన అడవిలో ఉన్న దుర్గం గుట్టను జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ తో కలిసి సందర్శించారు. జిల్లా కలెక్టర్ దట్టమైన అటవీ ప్రాంతం లో ట్రేకింగ్ చేస్తూ దుర్గం గుట్టపై ఉన్న కాకతీయుల భారీ రాతి కట్టడాలను పరిశీలించారు. దుర్గం గుట్ట ప్రాముఖ్యత రాతి కట్టడాల చరిత్ర అటవీ విస్తీర్ణం పలు అంశాలను జిల్లా కలెక్టర్కు అటవీశాఖ అధికారి రాహుల్ కిషన్ యాదవ్ కులంకషంగా వివరించారు. అనంతరం తాడ్వాయి మండలంలోని బ్లాక్ బెర్రీ ఐలాండ్ పర్యాటక ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. దుర్గం గుట్ట మరియు బ్లాక్ బెర్రీ ఐలాండ్ ప్రాంతాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని , ఇక్కడికి వచ్చే పర్యాటకుల కోసం సెల్ఫీ పాయింట్స్, దుర్గగుట్ట చుట్టూ పై భాగం లో రైలింగ్ ఏర్పాటు చేయాలని , బ్లాక్ బెర్రీ ఐలాండ్ లో పర్యాటకుల ఆటవిడుపు కోసం పలు క్రీడా అంశాలను ఏర్పాటు చేయాలని , చరిత్ర పర్యాటకులకు వివరించేందుకు గైడ్ ను ఏర్పాటు చేయాలని , క్లాక్ టవర్ వెళ్లే మార్గంలో చెక్కతో చేసిన మెట్లను అమర్చాలని అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ క్లాక్ టవర్ పైభాగం నుంచి చుట్టూ అటవీ అందాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## గాంధీ భవన్‌లో రేపటి నుంచి జిల్లాల వారీగా కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశాలు...

**కరీంనగర్ జిల్లా, సెప్టెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** రేపటి నుంచి జిల్లాల వారీగా గాంధీ భవన్ లో సమీక్షలు నిర్వహించ బోతున్నారు. రేపు ఉదయం 11 గంటలకు నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మొదట వరంగల్ జిల్లా, మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల వరకు కరీంనగర్ జిల్లా 4 గంటల నుంచి 6 గంటల వరకు నిజామాబాద్ జిల్లా సమీక్ష సమావే శాలు జరుగనున్నాయి. ఈ సమీక్షలో ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదా స్ మున్షీ, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్, సంయుక్త కార్యదర్శి పీసీ విష్ణునాథ్ తో పాటు పీసీసీ అధ్యక్షులు, మంత్రులు, జిల్లా ఇంచార్జ్ మంత్రి, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, డీసీసీ అధ్యక్షులు, పోటీ చేసిన ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ అభ్యర్థుల, టీపీసీసీ ఆఫీస్ బేరర్లు, కార్పొరేషన్ చైర్మన్ లు, మాజీ మంత్రు లు, మాజీ ఎంపీలు మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్సీలు, ఫ్రంటల్ చైర్మన్ లతో పాటు ముఖ్య నాయకులు పాల్గొనున్నారు.



## కాంట్రాక్ట్ కార్మికుల ఐక్య పోరాటాల ఫలితంగానే ఐదు వేల రూపాయల లాభాల వాటా....

**● చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ బలరాం చిత్తశుద్ధిమూలంగానే కాంట్రాక్టు కార్మికులకు లాభాల వాటా ● ఇదే రకంగా వేతనాల పెంపుపై కూడా నిర్ణయం తీసుకోవాలి ● PSCWU IFTU రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్ కే యాకూబ్ షావలి, తోకల రమేష్**





**రామగుండం, సెప్టెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులకు ఐదు వేల రూపాయల లాభాల వాటా ప్రకటించడం కాంట్రాక్ట్ కార్మికుల ఐక్య విజయంగా భావిస్తున్నాం. ఈ విజయానికి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం చిత్తశుద్ధి ఎంతో ఉంది. అనేక సందర్భాల్లో చైర్మన్ ని కలిసినప్పుడు కాంట్రాక్టు కార్మికులకు లాభాలలో వాటా చెల్లిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. అన్ని సంఘాల పోరాట ఫలితం, కార్మికుల ఐక్యత స్ఫూర్తితో ఈ లాభాల వాటా అనేది సాధ్యమైంది. ఇదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సింగరేణి కాంట్రాక్టు కార్మికుల వేతనాల పెంపుపై కూడా నిర్ణయం తీసుకొని వేతనాలు పెంచే విధంగా వారి జీవితాల్లో వెలుగులు తెచ్చే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. 2013 నుంచి రావలసిన హై పవర్ కమిటీ వేతనాలు ఇవ్వకుండా సింగరేణి యాజమాన్యం కాంట్రాక్టు కార్మికుల వేతనాలను మిగిల్చుకున్నది. ఆ వేతనాల మిగులే నేడు సింగరేణి వస్తున్న లాభాలు. వాస్తవంగా పర్మినెంట్ కార్మికులతో సమానంగా పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు 50 శాతం మీద లాభాల వాటా చెల్లించాల్సి ఉండగా 5000 రూపాయలు మాత్రమే ప్రకటించింది. అయినప్పటికీ ఒక హక్కు సాధించిన విజయంగా మేము భావిస్తున్నాం. భవిష్యత్తులో వేతనాల పెంపుకు కాంట్రాక్ట్ కార్మికులంతా ఐక్య పోరాటాన్ని సిద్ధం కావాలని పిలుపునిస్తున్నాం.

## ఘనంగా డాక్టర్ ఏ ఎస్ రావు జయంతి వేడుకలు: ముఖ్య అతిధిగా టి రమేష్



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,సెప్టెంబర్ 20,(పి సి డబ్ల్యూ న్యూస్):**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఈ సి ఐ ఎల్, కమలానగర్‌లోని తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం లో స్ఫూర్తి గ్రూప్, విజ్ఞాన దర్శిని, డాక్టర్ ఏఎస్ రావు విజ్ఞాన వేదిక, భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో సంయుక్తంగా సిఐటియు ఆఫీసు మీటింగ్ హాల్లో పద్మభూషణ్ డాక్టర్ ఏఎస్ రావు 110 వ జయంతి సందర్భంగా నివాళి కార్యక్రమం మరియు డాక్టర్ ఏఎస్ రావు విజ్ఞానోత్సవ ప్రారంభ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో వివిధ కాలేజీల నుండి విద్యార్థులు అత్యధిక శాతం హాజరయ్యారు. సభా వేదిక మీదకి అతిథులను స్ఫూర్తి గ్రూపు నాయకులు జి శివరామకృష్ణ ఆహ్వానించారు. డాక్టర్ ఏఎస్ రావు గారి చిత్రపటానికి ముఖ్య అతిథి విజ్ఞాన దర్శిని వ్యవస్థాపకులు టి రమేష్ పూలమాలవేసి నివాళులు అర్పించారు. ముందుగా డాక్టర్ ఏఎస్ రావు విజ్ఞానోత్సవాల ప్రణాళికను రమేష్ డాక్టర్ ఏ ఎస్ రావు పుట్టినరోజు సెప్టెంబర్ 20 నుండి వర్ధంతి అక్టోబర్ 31 వరకు నిర్వహించాలని ప్రణాళిక విడుదల చేశారు.అధ్యక్షత వహించిన డాక్టర్ ఏఎస్ రావు విజ్ఞాన వేదిక ప్రధాన కార్యదర్శి పి.బి చారి మాట్లాడుతూ డాక్టర్ ఏఎస్ రావు గారు బాల్యం నుండి కడు పేదరికంలో మగ్గి,ముఖ్యంగా చదువు కోసం తపన పడ్డారని చెప్పారు. చదువు కోసం వారాలబ్బాయిగా ఉన్నారు. ఆ సందర్భంగా బ్రాహ్మణుడు అయినప్పటికీ శాఖ కలవలేదని వివక్షకు గురి చేస్తే చాలా బాధపడ్డాడు. అలాగే చదువు కోసం ఎన్నో అవమానాలైనా భరించి, చివరకు ఎంఎస్సీ తర్వాత అమెరికా స్టాంపర్డ్ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ పట్టాలను కూడా పొందారు. అక్కడే ఉండిపోకుండా భారతదేశానికి వచ్చి హెూమే జే బాబా సారథ్యంలో అప్సరా లాంటి అను రియాక్టర్లు, లేజర్ కిరణాలపై పరిశోధనలు చేసి దేశ స్వావలంబన కొరకు ఎంతో కృషి చేశారని చెప్పారు. ఈసీఐఎల్ నిర్మాణం చేయడంలో అంతా తానై సంస్థను ఉన్నత స్థాయికి తీసుకొచ్చారని చెప్పారు. ఆయన గొప్ప మానవతావాది, భౌతిక వాదిగా చివరి కంటా జీవించారని చెప్పారు. ముఖ్యఅతిథి విజ్ఞాన దర్శిని వ్యవస్థాపకులు టి రమేష్ మాట్లాడుతూ భారతదేశంలో గొప్ప మానవతావాది, సైంటిఫిక్ టెంపర్ ను ప్రజల్లో తీసుకెళ్లే గొప్ప జ్ఞాని అయిన డాక్టర్ ఎస్ రావు జీవించి ఉండటం గర్వకారణంగా ఉందని అన్నారు. ముఖ్యంగా నాడు టెక్నాలజీగా అభివృద్ధి కాని దశలో అలాగే ఎటువంటి అభివృద్ధి కాని దశలో కూడా శాస్త్ర సాంకేతిక పురోగతిని ముందుకు నడిపించారని చెప్పారు. ప్రజలలో నేటి పాలకులు మూఢనమ్మకాలను పెంచి పోషిస్తున్నారని అది చాలా నష్టదాయకమని అన్నారు. నేడు చాలా మంది పిల్లల్లో కాళ్లకు నల్ల దారాలు కట్టుకొని దిష్టి అని చెప్తున్నారు. అది ఏమాత్రం సరి కాదని దృష్టి ఎలా ఏర్పడుతుందో అది ఎలా ప్రభావం చూపలేదో వివరంగా చెప్పారు. డాక్టర్ ఏ ఎస్ రావు గురించి మనందరం తెలుసుకొని ఆయన చెప్పిన సైంటిఫిక్ టెంపర్ జ్ఞానాన్ని అందరికీ అందించాలని అన్నారు. విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సంతోష్ మాట్లాడుతూ డాక్టర్ ఏ ఎస్ రావు చూపిన బాటలో ఎస్ఎఫ్ఐ నడుస్తుందని చదువుకై పోరాడు, చదువుతూ పోరాడు అని నినాదంతో చదువు యొక్క ప్రాధాన్యతను ఎల్లప్పుడూ విద్యార్థుల్లో కలిగిస్తుందని అన్నారు. స్ఫూర్తి గ్రూపు బాధ్యులు గొడుగు యాదగిరిరావు మాట్లాడుతూ విజ్ఞానోత్సవాల ప్రతి కాలేజీ స్కూల్లోనూ బస్తీలలోనూ ఎస్ రావు సినిమాను ప్రదర్శించడం, అలాగే సైంటిఫిక్ టెంపర్ ను ప్రచారం చేయటం, మూఢనమ్మకాలు వ్యతిరేకంగా వివరించటం, సెమినార్లు ఎగ్జిబిషన్లు విద్యార్థులకు వివిధ రకాల పోటీలను ఏర్పాటు చేయడం జరుగుతుందని చెప్పారు. చివరగా గొడుగు యాదగిరిరావు వందన సమర్పణ చేశారు. విద్యార్థులు,సభికులు అందరూ డాక్టర్ ఏఎస్ రావు చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. ఎస్ఎఫ్ఐ నాయకులు శ్యామ్ రావు, నిఖిల్, మాథ్యూస్, శ్రీమన్నారాయణ, జి శివరామకృష్ణ, జయరాజ్, రుక్కయ్య, శ్రీనివాసరావు, శ్రీనివాస్, బీడీఎల్ సత్యనారాయణ, డైరెక్టర్ రఘు, గిరీష్, వెంకట రమణయ్య శ్రీమతి శోభ, కోమటి రవి, ఆర్ ఎస్ ఆర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటర్ నమోదు చేసుకోవాలి

**- ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించాలి - ఎలక్షన్ కమిషన్ డిప్యూటీ సీఈవో హరి సింగ్**



**చిట్యాల, సెప్టెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఇంటింటి సర్వే పగడ్బందీగా నిర్వహించాలని ఎలక్షన్ డిప్యూటీ సీఈవో హరిసింగ్ అన్నారుచిట్యాల మండలంలలోని తిరుమలాపురం162. చల్లగారిగే 200 పోలింగ్ కేంద్రాలలో రెవెన్యూ సిబ్బంది శు క్రవారం రోజున ఇంటింటి సర్వే నిర్వహించారు ఎలక్షన్ కమిషన్ డిప్యూటీ సీఈవో హరి సింగ్ పోలింగ్ కేంద్రాల్లో సందర్శించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్ లెవెల్ అధికార్లకు ఇంటింటి సర్వే పకడ్బందీ చెయ్యాలని 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్ నమోదు చెయ్యాలని సూచించారు ఈకార్యక్రమంలో మండల తహశీల్దార్ హేమ భూపాలపల్లి తహశీల్దార్ శ్రీనివాస్ ఎలక్షన్ డీటీ ఇమాంబాబా, గిర్దవార్ రాజు సూపర్వైజర్లు రెవెన్యూ సిబ్బంది ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

## నాత్ శరీఫ్ ఆలపించిన చిన్నారులకు రూ.52వేల నగదు అందజేసిన సుప్రీం జావిద్...



**కరీంనగర్, సెప్టెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** మహమ్మద్ ప్రవక్త జన్మదిన పురస్కరించుకొని నగరంలోని హుస్సేనీపురాలో 5సంవత్సరాల నుంచి 12సంవత్సరాల లోపు వయస్సు కలిగిన చిన్నారులకు నిర్వహించిన నాత్ కి మహిఫీల్ లో విజేతలకు కరీంనగర్ బైక్ ఆటో కన్సల్ట్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు సుప్రీం జావిద్ రూ.52వేల నగదును ప్రోత్సాహకంగా అందించి ఉదార స్వభావాన్ని చాటారు. నాత్ కి మహిఫీల్ కాంటెస్ట్ లో మొదటి బహుమతి సాధించిన విజేతకు 15వేలు, ద్వితీయ విజేతకు 10వేలు, తృతీయ బహుమతిగా ఐదు వేల రూపాయలు నగదు రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మిగతా చిన్నారులందరికీ వారి ప్రతిభను ప్రోత్సహించాలని ఉద్దేశంతో ప్రతి ఒక్కరికి వెయ్యి రూపాయల చొప్పున నగదు అంద చేశారు. ఈ బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమం నగరంలోని సర్కస్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన జల్సా ఆధ్యాత్మిక సదస్సులో పంపిణీ చేశారు. చిన్నారులను ప్రోత్సహించాలని సంకల్పంతో ముందుకొచ్చి కార్యక్రమాన్ని నిర్వహించి వారికి నగదు రూపంలో 52,000 అందించిన సుప్రీం జావిద్ ఇదార స్వభావం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## అభయ ఫౌండేషన్, సీడ్ యూఎస్ఏ, విహె వారిచే వరద బాధితులకు నిత్యావసర సరుకుల పంపిణీ



**ఖమ్మం, సెప్టెంబర్ 20 (పీసీడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):**ఖమ్మంలో మున్నేరు వరద బాధితులకు ఖమ్మం సిటీ క్యాంపస లో వివేకానంద ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ లో నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమం జరిగింది . ఈ కార్యక్రమంలో విహె ఫౌండర్ దేవకి వాసుదేవరావు వితరణ కిట్లు అందజేశారు . మున్నేరు పరివాహ ప్రాంతాల లో క్షేత్రస్థాయిలో పరిశీలించి పూర్తి స్థాయిలో నష్టం జరిగిన 500 మంది బాధితులకు 10కేజీల బియ్యం , కందిపప్పు , నూనె , కారం , టీ పొడి , పసుపు , బ్లాంకెట్స్ , చాప , రెండు దిండ్లు అండ్ఆలౌట్ కూడిన కిట్లును ఇవ్వడంజరిగింది .వాసుదేవరా వు మాట్లాడుతూ ఖమ్మంలో జరిగినటువంటి ఈ విపత్తు చాలా బాధాకరమని చాలామంది నిరాశ్రయులయ్యారని వారి సహాయార్థం నిత్యావసర వస్తువులు సంబంధించిన కిట్టు ఇచ్చి తమ వంతు సహకారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు . తమ ఇన్స్టిట్యూట్ ద్వారా రకరకాల శిక్షణ తరగతులను తెలుపుతున్నట్టు తెలిపారు . ఈ కార్యక్రమంలో మేళ్లచెరువు వెంకటేశ్వర్లు, చిరు వ్యాపారుల సంఘం అధ్యక్షులు మిట్టపల్లి రవి మరియు విహె సంస్థ బాధ్యులు , జయంతి పటేల్ , రాముడు (రామిరెడ్డి ) , సుధాకర్ , భద్రం , లలిత మరియు వాలంటీర్స్ పాల్గొన్నారు .

## సుడా అధికారుల సమావేశంలో పలు కీలక నిర్ణయాలు...

- కమర్షియల్ బిల్డింగ్స్ పర్మిషన్ల చార్జీల విషయంలో నిర్లక్ష్యం చేయవద్దు
- మాస్టర్ ప్లాన్ పై అభిప్రాయ సేకరణ ఈనెల ఆఖరు లోపల సమావేశం నిర్వహించాలి
- అభివృద్ధి పనులపై అంచనాలు తయారు చేయాలి
- ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు త్వరితగతిన పూర్తి చేయాలి
- అక్యుపేషన్ సర్టిఫికేట్ లేకుంటే శాశ్వత వసతులు కల్పించరాదు



**కరీంనగర్, సెప్టెంబర్ 20 (పీసీడబ్ల్యూ న్యూస్):** సుడా కార్యాలయంలో చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అధ్యక్షతన వైస్ చైర్మన్ మరియు అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి పలు కీలక అంశాలపై నిర్ణయాలు తీసుకున్నారు.కమర్షియల్ బిల్డింగ్స్ పర్మిషన్ల చార్జీల విషయంలో నిర్లక్ష్యంగా ఉండవద్దని దానివల్ల లక్షల రూపాయలు రెవెన్యూ కోల్పోతున్నామని వెంటనే నోటీసులు జారీచేయాలని నిర్ణయం తీసుకున్నారు.ఈనెల ఆఖరులోపల మంత్రుల సమయం తీసుకొని మాస్టర్ ప్లాన్ పరిధిలోని ప్రజా ప్రతినిధులతో అధికారులతో కలెక్టర్ అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసి అభిప్రాయ సేకరణ చేయాలని నిర్ణయం తీసుకున్నారు.అభివృద్ధి పనులపై అంచనాలు తయారు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించడమైనది.ఎల్ ఆర్ ఎస్ దరఖాస్తులు త్వరితగతిన పూర్తి చేయాలని నిర్ణయించదమైనది. అక్యూపేషన్ సర్టిఫికేట్ తప్పనిసరిగా తీసుకోవాలని లేకుంటే ఎటువంటి శాశ్వత వసతులు కల్పించరాదని నిర్ణయం తీసుకున్నారు.ఈ సమావేశంలో డిపివో రవీందర్,చీఫ్ ప్లానింగ్ అధికారి కోటేశ్వర్, డిటిసిపి ఆంజనేయులు,ఈఈ యాదగిరి,డిఈ రాజేంద్ర ప్రసాద్ మరియు సుడా సిబ్బంది పాల్గొన్నారు.

## పాము కాటుకు గురైన విద్యార్థిని పరామర్శించిన బీఆర్ఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు తోట ఆగన్న...

**● బీసీ వెల్ఫేర్ హాస్టల్ లో విద్యార్థికి పాము కాటు ● మెరుగైన వైద్య సేవలు అందించాలని డాక్టర్ ని కోరడం జరిగింది ● పాము కాటు వేసిన విద్యార్థిని బీఆర్ఎస్ పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు శ్రీ తోట ఆగన్న ఎల్లారెడ్డిపేటలోని అశ్విని ఆసుపత్రిలో పరామర్శించారు**



**రాజన్న సిరిసిల్ల జిల్లా, 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం గాలి పల్లి బీసీ వెల్ఫేర్ హాస్టల్లో 6వ తరగతి చదువుతున్న రామావత్ రోహిత్ అనే 12 సంవత్సరాల విద్యార్థి కుడి చేతి పై ప్రమాదవశాత్తు నాగు పాము కాటు వేయడంతో అస్వస్థతకు గురయ్యాడు. దీంతో వెంటనే విద్యార్థి రమావత్ రోహిత్ ను ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

# ఎమ్మెల్యే నాయిని అభివృద్ధి ప్రదాత: డాక్టర్ పేరుమాండ్ల రామకృష్ణ



**హనుమకొండ ప్రతినిధి: సెప్టెంబర్ 20 (పీసీడబ్ల్యూ న్యూస్):** వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాగిని రాజేందర్ రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తూ అభివృద్ధి ప్రధాతగా నిలిచారని ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ అన్నారు. శుక్రవారం తన కార్యాలయంలో మాట్లాడుతూ.. మాజీ ఎమ్మెల్యే వినయ భాస్కర్ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి ని ఉద్దేశించి రాజకీయ బ్రోకర్ అనడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, ముందు చూపుతో జిల్లాను వర్షాకాలంలో మునగకుండా నయీమ్ నగర్ బ్రిడ్జిని నిర్మించి కాపాడిన ఆపద్బాంధవుడు ఎమ్మెల్యే నాయిని అనీ డాక్టర్ రామకృష్ణ అన్నారు. మీరు మాజీ చీఫ్ విప్ అయి ఉండి రాజ్యాంగ విలువలు తెలిసిన మీరు ప్రజా సమస్యల మీద ఎమ్మెల్యే కి ఒక ప్రతిపక్ష నాయకుడి లాగా సలహాలు సూచనలు ఇవ్వాలని అన్నారు . ఒక ఎమ్మెల్యే ని రాజకీయ బ్రోకర్ అని సంబోధించడం మంచి పదజాలం కాదు. మీ హయాంలో వరంగల్ జిల్లా అభివృద్ధికి నోచుకోలేదు. ముఖ్యంగా వర్షాలకి వరంగల్ జిల్లా మునిగిపోయెది ప్రతి సంవత్సరం. వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి ఎమ్మెల్యే అయిన వెంటనే ముఖ్యంగా జిల్లాని కాపాడాలని ఉద్దేశంతోటి పశ్చిమ నియోజకవర్గంలో నయీమ్ నగర్ నాలాని నిర్మించడంతో వరంగల్ జిల్లాని మునగకుండా వర్షాకాలం నుండి కాపాడిన ఘనత నాయిని రాజేందర్ రెడ్డిది. మీ హయాంలో మొదట్లోనే వదిలేసిన కాలేజీ కళాక్షేత్రాన్ని హైదరాబాదులో రవీంద్ర భారతి లాగా వరంగల్ జిల్లాలో కాలోజి కళాక్షేత్రం కూడా అంతటి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకునే విధంగా ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి పశ్చిమ నియోజకవర్గంలో కృషి చేస్తున్నారు. మీ దగ్గర ఉన్న కార్పొరేటర్లు నాయకులు మా పార్టీలోకి మా ఎమ్మెల్యే నాయిని దగ్గరికి వచ్చి చాలా సంతోషంగా ఉన్నారు. ప్రతి ఒక్కరి కష్టంలో మనం తోడు ఉండాలనే సిద్ధాంతం ఎమ్మెల్యే నాయిని గారు మాకు నేర్పిన పాఠం. వరంగల్ జిల్లా అభివృద్ధి అవుతుంటే ఓర్చుకోలేక అసభ్య పదజాలంతో మాట్లాడుతున్న మీరు ఇకనైనా మీ మాట తీరు మార్చుకోవాలని అన్నారు. ప్రజల కోసం పనిచేసే నాయకులను ప్రజలు గుర్తించుకుంటారని డాక్టర్ రామకృష్ణ అన్నారు. ఓబీసీ రాష్ట్ర కో-ఆర్డినేటర్ జనార్ధన్ గౌడ్ మాట్లాడుతూ కుటుంబ నేపథ్యం కెసిఆర్ ముఖచిత్రంతో ఎమ్మెల్యే అయిన మీరు కనీసం స్మార్ట్ సిటీ నిధులను ఎలా వాడుకోవాలి కూడా తెలియక వెనక్కి పంపిన ఘనత మీది అని బండారి జనార్ధన్ గౌడ్ అన్నారు. ఈ కార్యక్రమంలో గొర్రె రాజు బండారి మధు వెంకన్న అనిరుద్ కుమార్ భరత్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ, మలేరియా సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**● ప్రముఖ సీనియర్ వైద్యులు, MS Ortho, Trauma, Spine & Joint Replesment Surgen డాక్టర్ సుఖేష్ రెడ్డి**



**హనుమకొండ ప్రతినిధి, సెప్టెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ సీజనల్ వర్షాకాలంలో ఎక్కువగా విష జ్వరాలు రావడం, ఇందులో ముఖ్యంగా డెంగ్యూ, చికెన్ గున్యా, టైఫాడ్, వైరల్ ఫీవర్ వస్తున్నాయని, వీటి నివారణ కొరకు తగు జాగ్రత్తలు తీసుకుంటూ.. ఏమాత్రం అస్థతకు గురైన వెంటనే వైద్యుల్ని సంప్రదించి మెరుగైన వైద్యం పొందాలని ప్రముఖ సీనియర్ వైద్యులు, MS Ortho, Trauma, Spine & Joint Replesment Surgen డాక్టర్ సుఖేష్ రెడ్డి అన్నారు. గురువారం కాజీపేటలో ప్రభావతి నర్సింగ్ హోమ్ ఇప్పుడు 50 పడకల మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి గా పున: ప్రారంభించబడిన ఫాతిమా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సుకేశ్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..ప్రస్తుత వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. డెంగ్యూ జ్వరంతో బాధపడుతున్న చాలా మంది వ్యక్తులు వారి కండరాలు, ఎముకలు, కీళ్లలో నొప్పిని అనుభవిస్తారని, ఇది తేలికపాటి అసౌకర్యం నుండి మరింత తీవ్రమైన నొప్పుల వరకు ఉంటుంది. ప్రస్తుత వర్షాకాలంలో వాతావరణంలో చోటు చేసుకునే మార్పుల ఫలితంగా సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, చికెన్ గునియా వంటి వ్యాధులతోపాటు విష జ్వరాలు ప్రబలే అవకాశం అధికంగా ఉంటుందని ఆయన తెలిపారు. ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆరోగ్యం కాపాడుకోవడానికి ప్రజలు కాచి వడబోసిన నీటిని తీసుకోవడం మంచిదని డాక్టర్ సుకేశ్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ ఓ బి జి డాక్టర్ సురభి, డాక్టర్ యామిని, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ అర్చన పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ, క్రిమిలేయర్ అమలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటం, తిరుగుబాటు చేయాలి

**- ఎస్సీ. ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జాతీయ చైర్మన్ దళిత బహుజన పార్టీ DBP జాతీయ అధ్యక్షులు సుప్రీం కోర్ట్ న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్ పిలుపు.**



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 20(పీసీడబ్ల్యూ న్యూస్):** నేడు కరీంనగర్ ప్రెస్ క్లబ్ లో జరిగిన మీడియా సమావేశం లో ఎస్సీ ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గవ్వల శ్రీకాంత్ తో కలిసి మాట్లాడుతూ.. బీజేపీ. ప్రధాని నరేంద్ర మోడీ. కాంగ్రెస్ ప్రతి పక్షం మనువాద పార్టీ లు కుట్రలు చేసి సుప్రీం కోర్ట్ ద్వారా తీర్పు ఇచ్చారని ఆరోపణలు చేసారు. సుప్రీం కోర్ట్ తీర్పు ను రద్దు చేయాలని.. తెలంగాణ లో సీఎం. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ సర్కార్ వేసిన మంత్రుల ఉత్తమ్ కుమార్ రెడ్డి నెత్రుత్యం లో వర్గీకరణ. క్రిమిలేయర్ అమలు కోసం కమిటీ వేసి దళితులకు తీరని ద్రోహం చేసారని విమర్శ చేసారు సుప్రీం తీర్పు, రేవంత్ రెడ్డి వేసిన కమిటీని రద్దు చేయాలని డిమాండ్ చేసారు. సుప్రీం తీర్పు పైన వందకు పైగా రివ్యూ పిటిషన్ లు పెండింగ్ ఉండ గా.. రేవంత్ రెడ్డి వర్గీకరణ కమిటీ వేయడం సిగ్గు చేటన్నారు.వర్గీకరణ అమలు కమిటీ ని రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ను డిమాండ్ చేస్తూ..సెప్టెంబర్ 30న ఛలో హైదరాబాద్ సచివాలయం ముట్టడి కి తరలి రావాలని. వర్గీకరణ అడ్డుకోవడం కోసం రాజ్యాంగం హక్కుల రక్షణ కోసం మనువాదుల దోపిడీ పాలకుల పైన తిరుగుబాటు చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో సమితి రాష్ట్ర అధ్యక్షులు గవ్వల శ్రీకాంత్. అల్ ఇండియా ఎస్సీ. ఎస్టీ అడ్వకేట్స్ ఫోరమ్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పసుల రాజలింగం. మాలమహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్ల రమేష్ మాలమహానాడు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు యనమల మంజుల. మాల ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు బద్దం డేనియల్ దళిత బహుజన పార్టీ DBP కరీంనగర్ జిల్లా అధ్యక్షులు రాగి రాజేష్. వంచిత్ బహుజన్ అఘాడి రాష్ట్ర కార్యదర్శి తీగల శేఖర్. జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్.రాష్ట్ర నాయకులు నిచ్చికోల రాంచందర్.లింగాల. జలపతి చిప్పరి కరుణాకర్. పిట్ల ఈశ్వర్. దుగుట రాజులు పాల్గొన్నారు.

# జిల్లాలో పలు మండలాలలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీలు





చిన్న గూడూరు, సెప్టెంబర్ 20 (పిసిడబ్ల్యూ న్యూస్): జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ జిల్లాలోనీ మహబూబాబాద్ మండలం, పర్వతగిరి హై స్కూల్, చిన్నగూడూరు మండల కేంద్రంలోని కస్తూరిబా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, జిల్లా పరిషత్ హైస్కూల్, అంగన్వాడి కేంద్రం, చిన్న గూడూరు -ఉగ్గంపల్లి మధ్యలో ఉన్న ఆకేర్ వాగు, మరిపేడ మండల కేంద్రంలోని కస్తూరిబా వసతి గృహం , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గిరిజన ఆశ్రమ పాఠశాలను ఆకస్మిక తనిఖీలు శుక్రవారం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యా బోధనలు అందించాలని అన్నారు. మెనూ ప్రకారం భోజనం వసతి కల్పించాలని, మరుగుదొడ్లు పరిశుభ్రత పాటించాలని, విద్యుత్ నిరంతరం ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కాంపౌండ్ వాల్స్ సరిచూసుకోవాలని, వసతి గృహాలలో డైనింగ్ హాల్స్, కిచెన్, స్టడీ రూమ్, శుభ్రత పాటించాలని అన్నారు. క్రమం తప్పకుండా షెడ్యూలు ప్రకారం పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించాలని, విద్యార్థిని విద్యార్థుల యొక్క హెల్త్ ప్రొఫైల్ పరీక్షిస్తూ ఉండాలని సంబంధిత ప్రిన్సిపల్స్,వార్డెన్లు ఆదేశించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, హెల్త్ సబ్ సెంటర్స్, ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, ఫీవర్ ఇంటింటి సర్వే నిర్వహించి, సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగ్యూ, తదితర వైరల్ ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు వహించాలని తెలిపారు.కమ్యూనిటీ హెల్త్ సెంటర్స్ ,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలని,ఇన్ పేషెంట్ లకు వైద్య సేవలు అందించాలని, తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని వైద్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అవసరం ఉన్నచోట వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు.పౌష్టిక ఆహారం లోపం కలిగిన శ్యామ్ పిల్లలకి బాలామృతం పౌష్టిక ఆహార పదార్థాలు అందించి మ్యామ్ లోకి తీసుకురావడానికి వైద్య ఆరోగ్యశాఖ, ఐసిడిఎస్ సిబ్బంది షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. గ్రామాలు, మున్సిపల్ పరిధిలలో శానిటేషన్, ఫాకింగ్, తడి చెత్త , పొడి చెత్త వేరు చేసి సెగ్రిగేషన్ చేయాలని, సీజనల్ వ్యాధులు రాకుండా, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సానిటేషన్ నిర్వహణ, సీజనల్ వ్యాధుల నియంత్రణ, వసతి గృహాల తనిఖీలు, తదితర కార్యక్రమాలపై ప్రత్యేక అధికారులను నియమించి జిల్లాను ఆరోగ్యవంతమైన జిల్లాగా తీర్చిదిద్దుటకు పక్క ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటన వెంట తొర్రూరు ఆర్డీవో నరసింహారావు, చిన్న గూడూరు, తహసిల్దార్ మహబూబ్ అలీ, ఎంపీడీవో రామారావు, మరిపెడ తహసిల్దార్ సైదులు, ప్రిన్సిపల్ మాధవి, హరి సింగ్ రాథోడ్, మెడికల్ ఆఫీసర్ రవి నాయక్, సంబంధిత అధికారులు ఉన్నారు.

# మానసిక వికలాంగులకు తోడ్పాటునందించాలి: మధ్యప్రదేశ్ కమీషనర్ పి. నరహరి





**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబరు 20(పీసీడబ్ల్యూ న్యూస్):** సమాజంలో ఉన్నటువంటి మానసిక వికలాంగులకు మనవంతుగా తోడ్పాటునందిస్తూ స్ఫూర్తి నివ్వాలని మధ్యప్రదేశ్ రాష్ట్ర కమీషనర్ పరికిపండ్ల నరహరి సూచించారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మహాత్మానగర్ లో స్వాతంత్ర్య సమరయోధుల ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మానసిక వికలాంగుల పాఠశాల ను శుక్రవారం నరహరి సందర్శించారు.పాఠశాల విద్యార్థులు పూల బొకే తో వారికి స్వాగతం పలికారు.వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాల కరెస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి సహకారం తో పాఠశాలకు సంబందించిన సామాగ్రి కోసం అవసరమైన చెక్ ను అందించారు. అనంతరం నరహరి మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటుగా వేరే జిల్లాల్లో కూడా ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిజమైన సహాయార్థులకు సేవలు అందించాలనే లక్ష్యంతో ముందుకొస్తున్న ఫౌండేషన్ కు సహాయ, సహకారాలు అందిస్తున్నవారికి అభినందనలు తెలిపారు. మానసిక వికలాంగులకు సేవలు చేయడమే కాకుండా వారికి విద్యాబుద్ధులు నేర్పిస్తూ, సమాజానికి అవసరమయ్యేలా తీర్చిదిద్దేలా విధులు నిర్వహిస్తున్న వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇలాంటి వారికోసం ట్రస్ట్ ను ఏర్పాటు చేసి గొప్ప కార్యక్రమం చేస్తున్న నిర్వాహకులకు ధన్యవాదములు తెలిపారు. ఇంకా ఏమైనా అవసరాలు ఉంటే ఫౌండేషన్ ద్వారా సహకరించడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని పేర్కొన్నారు.ఆలయ ఫౌండేషన్ సిఈఓ తీట్ల రమేష్, మిట్టపెల్లి రాజేందర్, న్యాయవాది సుగుర్తి జగదీశ్వరాచారి,బొంతల కళ్యాణ్ చంద్ర,శేఖర్, ఉమేశ్వర్, పరికిపండ్ల రామ్, తాజోద్దిన్,ఆసంపెల్లి నాగరాజు,గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, సుమంత్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెఆర్ నగర్‌లోని రిటైనింగ్ వాల్, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను పరిశీలించిన కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్



**మల్కాజ్గిరి,20(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని బిజెఆర్ నగర్‌లో రిటైనింగ్ వాల్ మరియు మెట్ల నిర్మాణ పనులను పోల్స్ షిఫ్టింగ్ ట్రాన్స్ఫార్మర్ షిఫ్టింగ్ పను లను కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీకాంత్ ఎలక్ట్రికల్ ఏఈ గోపాల్ నాయకులు బాబు సత్యనారాయణ సంపత్ రావు కిషోర్ తదితరులు పాల్గొన్నారు

# పోషణ మాసం కార్యక్రమంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**- కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, అధికారులు, అంగన్వాడి కార్యకర్తలు**





**మల్కాజ్గిరి, 20(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** సెప్టెంబర్ 1 నుండి 30 వరకు జరుపుకునే పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా, ఐ.సి.డి.ఎస్.అల్వాల్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో మల్కాజిగిరి మరియు అల్వాల్ సెక్టర్ పరిధిలోని మాసోంత్సవం నేరెడ్మెట్ డివిజన్ జి.కే.సరస్వతి ఫంక్షన్ హాల్ జరిగిందిఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు."నేటి సుపోషిత బాలికలే - రేపటి శక్తి వంతమైన మహిళలు"అనే నినాదంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తల జీతాల పెంపు కోసం కృషి చేస్తామని, ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని, ప్రభుత్వ పథకాలు అర్హులైన అంగన్వాడీ కార్యకర్తలకు అందేలా కృషి చేస్తానని , ఏ సమస్యా ఉన్నా నా దృష్టి కి తీసుకురావాలని ఆయా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాను అని అన్నారు.ఈ కార్యక్రమానికి స్వాతి, కార్పొరేటర్లు, సబితా అనిల్ కిషోర్ ,మీనా ఉపేందర్ రెడ్డి, మేకల్ సునీత రాము యాదవ్, మాజీ కార్పొరేటర్ శ్రీదేవి, సీనియర్ నాయకులు రావుల అంజయ్య, బద్దం పరశురామ్ రెడ్డి, జీ.కే హనుమంత్ రావు, అంగన్వాడీ, సూపర్వైజర్లు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# లడ్డూను అపవిత్రం చేసిన వారిపై దర్యాప్తు

**- బీజేపీ సీనియర్ నేత మాధవి లత డిమాండ్**

**హైదరాబాద్,20(పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** తిరుమల శ్రీవారి లడ్డూను అపవిత్రం చేసిన వారిపై దర్యాప్తు జరపాలని.. నిందితులను కఠినంగా శిక్షించాలని బీజేపీ సీనియర్ నేత మాధవి లత డిమాండ్ చేశారు. తిరుమల లడ్డూ వ్యవహారంపై మాధవి లత స్పందించారు. ఆమె శుక్రవారం మాట్లాడారు. తిరుపతి ప్రసాదం విషయంలో ఇలా జరగడంపై భావోద్వేగానికి గురయ్యారు. త్వరలో సీఎం చంద్రబాబును కలిసి మాట్లాడతానని ఆమె స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా హిందూ సమాజమంతా కదిలి రావాలని కోరారు. చంద్రబాబు హయాంలో ఈ విషయం బయట పడటం అభినందనీయం. పార్టీలు ఏవైనా కలియుగ ప్రత్యక్ష దైవం వెంకటేశ్వర స్వామి ప్రసాదం అపవిత్రం కావడం అనేది గుండె తరుక్కుపోయేలా చేసింది. దీన్ని ఉద్యమంలా తీసుకొని హైందవ ధర్మాన్ని కాపాడటానికి టీటీడీని సందర్శిస్తాం. చంద్రబాబుకు త్వరలో నేను వ్యక్తిగతంగా లేఖ రాస్తా. అవకాశం ఉంటే ప్రధాని మోదీని, అమిత్ షాను కలిసి కారకులపై చర్యలు తీసుకోవాలని కోరతా. ఇది రాజకీయాలతో ముడిపెట్టి మాట్లాడే అంశం కాదని మాధవిలత పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు కామెంట్స్ ఇప్పుడు దేశవ్యాప్తంగా చర్చనీయాంశం అవుతున్నాయి. తిరుపతికి సంబంధించిన ట్యాగ్‌లు సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతు న్నాయి. సీఎం జగన్ సర్కార్ నిర్లక్ష్యం, కావాలని చేసిన కుట్రే తిరుపతి లడ్డూలు అపవిత్రమవడానికి కారణమయ్యాయని నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ఇప్పటికే అధికార పార్టీ సహా.. వైసీపీ మినహా ఇతర పక్షాలన్నీ జగన్‌పై దుమ్మెత్తిపోస్తున్నాయి. తిరుమల కొండపై అన్యమత ప్రార్థనలు జరుగుతున్నట్లు టీడీపీ నేతలు ఎప్పటి నుంచో గగ్గోలు పెడుతున్నారు. తాజాగా వైసీపీ పాల్పడిన దుర్మార్గాలు ఒక్కొక్కటిగా బయటకి వస్తుండటంతో ఆ పార్టీ నేతలు దిక్కుతోచని స్థితిలోకి వెళ్లారు.